జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | గురువారం 5 ఫిబ్రవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 13 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528




## 140 మీటర్ల వెడల్పుతోనే అమరావతి

# ఔటర్ రింగ్ రోడ్డు

- క్లారిటీ ఇచ్చిన అధికారులు
- 250 మీటర్లు తీసుకుంటే నష్టపోతామని కొద్ది రోజులుగా ఆందోళన చెందుతున్న రైతులు
- ఇది ముందు జాగ్రత్త కోసమేననీ 140 మీటర్ల వెడల్పుతోనే ఓఆర్ఆర్ నిర్మిస్తామని అధికారులు స్పష్టత
- ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఓఆర్ఆర్‌కు అనుమతిచ్చినప్పుడు కేవలం లోపలివైపు మాత్రమే సర్వీస్ రోడ్డు నిర్మాణానికి ఆమోదం




## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేత

- ఇప్పటికే మణిపూర్ సీఎంగా యుమ్నం ఖేంచంద్‌ను బీజేపీ ప్రకటించిన సంగతి తెలిసిందే
- దాదాపు ఏడాది తర్వాత రాష్ట్రపతి పాలనను ఉపసంహరించుకుంది
- ఈశాన్య రాష్ట్రంలో రాజ్యాంగ ప్రక్రియను అధికారికంగా పునరుద్ధరించాలని హోం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ

## తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారం

# ఏం చేద్దాం!

- సీఎం చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ
- కుల రాజకీయాలు రెచ్చగొట్టి వైఎస్సార్సీపీ చేస్తున్న కుట్రలను ఎదుర్కొనే వ్యూహంపై చర్చ
- టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు వైఎస్సార్సీపీ కుట్రల ఉచ్చులో పడకుండా జాగ్రత్తల పైనా సమావేశం
- త్వరలో ఖాళీ కానున్న 4 రాజ్యసభ స్థానాలపైనా సమాలోచన
- చంద్రబాబు, పవన్ భేటీలో పలు అంశాలపై చర్చ



**అమరావతి**

తిరుమల లడ్డూ వ్యవహారంపై ఏమి చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చర్చించారు. బుధవారం వారిద్దరూ భేటీ అయ్యారు. రెండున్నర గంటలపాటు వారిద్దరూ సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న తాజా రాజకీయ పరిణామాలపై చంద్రబాబు, పవన్ మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. కుల రాజకీయాలను వైకాపా రెచ్చగొడుతోందని.. ఆ కుట్రలను ఎదుర్కొనేందుకు, ఆ పార్టీ ట్రాప్‌లో పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని నేతలిద్దరూ నిర్ణయానికి - మిగతా3లో



## వ్యవసాయ శాఖకు అదనపు నిధులు కేటాయించండి

### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కోరిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్న

**అమరావతి**

ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, ముందస్తుగా బడ్జెట్ కూర్పుపై రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రైతన్నలకు బలమైన అండగా నిలిచేలా వ్యవసాయ, అనుబంధ శాఖల అభివద్ధికి, అలాగే రాష్ట్రంలో పాడి పరిశ్రమను మరింత ప్రోత్సహించే దిశగా వ్యవసాయ మరియు పశుసంవర్ధక శాఖలకు అవసరమైన నిధుల కేటాయింపులపై సుదీర్ఘంగా - మిగతా3లో



## ప్రధాని మోదీకి జనరల్ నరవణే రాసిన పుస్తకం అందజేస్తా

- ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించిన రాహుల్ గాంధీ
- డోక్లాం వివాదం సమయంలో మోదీ తన బాధ్యతను సరిగ్గా నిర్వర్తించలేదని ఆరోపణలు
- ఆ పుస్తకంలోని విషయాలు లద్దాఖ్ సంక్షోభ సమయంలో ప్రభుత్వ ప్రతిస్పందన గురించి నిజాలను వెల్లడిస్తాయి
- "ఈ బుక్ అసలు లేదని, స్పీకర్, కేంద్ర ప్రభుత్వం, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ చెప్పారు.

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌తో వ్యవసాయ, పాడి రంగాలకు పూర్తి రక్షణ

- ఇండియా-యూఎస్ డీల్‌లో సుంకాలు 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గుతాయ్
- మేక్ ఇన్ ఇండియా, డిజైన్ ఇన్ ఇండియాలను ప్రమోట్ చేయడానికి వీలు కల్పిస్తుంది కూడా



## సాగునీటి సంఘాల అధ్యక్షులతో

# రేపు సమావేశం

- హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- వివరాలు వెల్లడించిన మంత్రి నిమ్మల రామానాయుడు
- 5 ఏళ్ళ వైసిపి విధ్వంశ పాలనకు ఇరిగేషన్ వ్యవస్థ గాడి తప్పింది
- 18వేల కోట్ల రూపాయిల బిల్లుల బకాయిలను కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా ఇచ్చారు.



**అమరావతి**

జలవనరుల శాఖ ఆధ్వర్యంలో గురువారం అమరావతిలో సాగునీటి సంఘాల అధ్యక్షులతో భారీ సమావేశం నిర్వహించను న్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. 5 ఏళ్ళ వైసిపి విధ్వంశ పాలనకు ఇరిగేషన్ వ్యవస్థ గాడి తప్పింది. 18వేల కోట్ల రూపాయిల బిల్లుల బకాయిలను కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా ఇచ్చారు. ఇరిగేషన్ శాఖను గాడిలో పెడుతూ, పోలవరం, హంద్రీనీవా, వెలిగొండ, గాలేరునగరి, పోలవరం ఎడమ ప్రధాన కాలువ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై ప్రత్యేక దష్టిపెట్టాం. ఖరీఫ్ పంట ముగిసినా రాయలసీమలో సైతం, రిజర్వాయర్లలో పుష్కలంగా నీరుందంటే చంద్రబాబు వాటర్ మేనేజ్ మెంట్ వల్లే సాధ్యమైంది. నాడు రాయల కాలంలో రాయలసీమ - మిగతా3లో

## బంగాల్‌ను టార్గెట్ చేస్తున్నారు

- ప్రజాస్వామ్యాన్ని కాపాడండి
- సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ
- ఓటర్ల జాబితా సవరణపై సర్వోన్నత న్యాయస్థానంలో హైడ్రామా
- ధర్మాసనం ముందు స్వయంగా వాదించిన ముఖ్యమంత్రి



## ఇక బెంగళూరు ఆరుగంటలే

**కర్నూలు :** ఏపీలో నేషనల్ హైవే ప్రాజెక్టుల పనులు వేగవంతం అయ్యాయి. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రంగంలోకి దిగి ఇటీవల ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నైకు కనెక్టివిటీకి సంబంధించి ప్రాజెక్టులపై ఆరా తీశారు. ఈ క్రమంలో నంద్యాల జిల్లాలో 167కే హైవే పనులు వేగవంతం చేశారు. ఈ నేషనల్ హైవే అందుబాటులోకి వస్తే బెంగళూరు తర్వగా వెళ్లొచ్చు.

## సాగునీటి సంఘాల అధ్యక్షులతో రేపు సమావేశం

-మొదటిపేజీ తరువాయి

చెరువుల నిండితే, నేడు చంద్రబాబు పాలనలో రిజర్వాయర్లు, చెరువులు నిండుకుండల్లా ఉన్నాయి. ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టుకుని, భూమిని కూడా రిజర్వాయర్ లా మార్చుకోవాలి. భూగర్భజలాలు పెంచుకోవాలని, కరువు రహిత రాష్ట్రంగా మార్చుకోవాలనేది చంద్రబాబు లక్ష్యం. నీటి భద్రత, వాటర్ మేనేజ్‌మెంట్, భూగర్భజలాల పెంపుపై సాగునీటి సంఘాలకు సీఎం చంద్రబాబు దిశా, నిర్దేశం చేయనన్నారు.

# ఏపీ చరిత్రలో సరికొత్త అధ్యాయం

# 6న క్వాంటమ్ వ్యాలీకి భూమి పూజ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సరికొత్త అధ్యాయం ప్రారంభం కాబోతోంది.. చంద్రబాబు కలల ప్రాజెక్ట్‌కు సంబంధించి కీలక ముందడుగు పడబోతోంది. ఈ నెల 6న అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ నిర్మాణాలకు సంబంధించి భూమిపూజ చేయనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సమీక్షించారు. ఈ నెల 6న ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అమరావతిలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు కలల ప్రాజెక్ట్ క్వాంటమ్ వ్యాలీ దిశగా మరో కీలక ముందడుగు పడింది. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ నిర్మాణాలకు సంబంధించిన భూమిపూజకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈ నెల 6న ఉదయం 11 గంటలకు అమరావతిలోని ఉద్దండరాయునిపాలెం సమీపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న క్వాంటమ్ వ్యాలీ నిర్మాణాలకు భూమిపూజ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్ట్ కోసం ఏపీ ప్రభుత్వం 50 ఎకరాల భూమిని కేటాయించిన సంగతి తెలిసిందేమరోవైపు అమరావతిలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ పేరుతో ఓ యూనివర్సిటీ ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఐటీశాఖ ప్రతిపాదనపై ఇవాళ జరిగే కేబినెట్ సమావేశంలో చర్చిస్తారు. ఈ వర్సిటీలో స్కూల్ విద్యార్థుల నుంచి పీజీ వరకు ఏఐలో విద్యా బోధన ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ రానుండటంతో ఈ వర్సిటీ అనుబంధంగా ఉంటుందని చెబుతున్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఓ గేమ్ ఛేంజర్ అంటోంది ప్రభుత్వం. ఇటీవల 14మంది ప్రముఖ నిపుణులతో రెండు కమిటీలను కూడా నియమించిన సంగతి తెలిసిందే. రాబోయే రోజుల్లో మరిన్న కంపెనీలను



ఆకర్షించాలని భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో భారీగా పెట్టుబడులు, ఉద్యోగాలు రావడం ఖాయం అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అందరూ క్వాంటమ్ టెక్నాలజీపై ఫోకస్ పెట్టారని చంద్రబాబు చెబుతున్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఆధునిక పరిశోధనలకు కేంద్రంగా మారబోతోందన్నారు. ఏకంగా లక్ష మంది నిపుణుల తయారీ లక్ష్యమని చెప్పుకొచ్చారు. ఇప్పటికే క్వాంటమ్ శిక్షణకు సంబంధించి 50వేలమంది విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు రిజిస్టర్ చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. రాబోయే రోజుల్లో క్వాంటమ్ టెక్నాలజీపై మరింత ఫోకస్ పెడతామన్నారు. ఒకవేళ ఎవరైనా క్వాంటం టెక్నాలజీ ద్వారా నోబుల్ ప్రైజ్ దక్కించుకుంటే వారికి రూ.100 కోట్లు నజరానా ఇస్తామని చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. అంతేకాదు ఏపీ ప్రభుత్వం ప్రత్యేకంగా క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీని రూపొందించిన విషయం తెలిసిందే. అభివృద్ధి, స్టార్టప్‌ల ఏర్పాటును ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది.

# ఆ మూడు సీట్లు దక్కేదెలా

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికీ ఒక లోటు ఉంది. రాష్ట్రమంతటా గెలిచామని ఆ పార్టీ భావిస్తోంది. కానీ ఓ మూడు చోట్ల మాత్రం ఆ పార్టీకి ఇప్పటివరకు విజయం దక్కలేదు. జగన్ ప్రభంజనంలో సైతం ఆ మూడు చోట్ల టిడిపి విజయం సాధించింది. విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం పార్లమెంట్ స్థానాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నో రకాల ప్రయోగాలు చేసింది. కానీ ఆ ప్రయోగాలు ఏవి ఫలించలేదు. ఎప్పటికప్పుడు అభ్యర్థులను మార్చింది. ఆ మార్పు ఎంతవరకు కూడా లాభం చేకూర్చలేదు. పైగా ఎంపీలుగా పోటీ చేసిన వైసీపీ నేతలకు అడ్రస్ లేకుండా పోయింది. రాజకీయ జీవితం లేకుండా పోయింది. ముఖ్యంగా విజయవాడ నుంచి పోటీ చేసిన ముగ్గురు నేతలు వైసీపీలో లేకుండా పోయారు. అందుకే ఇప్పుడు బలమైన అభ్యర్థిని రంగంలోకి దించాలని చూస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎవరూ చిక్కడం లేదు. విజయవాడలో పోటీ అంటేనే నేతలు భయపడిపోతున్నారు.2014లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇక్కడ బలమైన అభ్యర్థి అవుతారని భావించి.. పారిశ్రామికవేత్త కోనేరు ప్రసాద్ ను రంగంలోకి దించింది. అంతకు ముందు రెండు ఎన్నికల్లో ఇక్కడ తెలుగుదేశం పార్టీ ఓడిపోవడంతో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఎక్కువగా ఉంటుందని భావించింది. కానీ వైసీపీ లెక్కలు తప్పాయి. టిడిపి అభ్యర్థి కేసినేని నాని ఘనవిజయం సాధించారు. అయితే ఆ ఎన్నికల తరువాత కోనేరు ప్రసాద్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు దూరమయ్యారు. రాజకీయాలకు సైతం గుడ్ బై చెప్పారు.2019 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. అయితే అప్పట్లో కూడా విజయవాడ పార్లమెంటు స్థానం దక్కించుకోలేకపోయింది. రెండోసారి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన కేసినేని నాని ఇక్కడ ఘనవిజయం సాధించారు. ఆర్థిక



బలం ఉన్న పొట్లూరు వరప్రసాద్ ను రంగంలోకి దించింది. ఆయన ప్రముఖ నిర్మాతగా కొనసాగుతుండగా పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు జగన్. అయితే రాష్ట్రమంతటా ప్రభంజనం వీచింది కానీ .. విజయవాడలో మాత్రం టిడిపి అభ్యర్థి కేసినేని నాని గెలిచి పట్టు నిలుపుకున్నారు. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పొట్లూరు వరప్రసాద్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారు. క్రమేపి రాజకీయాలకు సైతం గుడ్ బై చెప్పారు.2024 ఎన్నికల్లో అనూహ్యంగా రెండుసార్లు ఎంపీగా పోటీ చేసి గెలిచిన కేశినేని నాని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అంతకుముందు రెండుసార్లు గెలిచేసరికి అదంతా తన చరిష్మ అన్నట్టు భావించారు. అయితే ఆయన పై టిడిపి అభ్యర్థిగా తమ్ముడు కేసినేని చిన్ని పోటీ చేసి గెలిచారు. దీంతో క్రియాశీలక రాజకీయాలకు గుడ్ బై చెబుతున్నట్లు కేశినేని నాని ప్రకటించారు. అయితే విజయవాడలో పోటీ చేస్తున్న వారంతా ఇలా రాజకీయాలకు గుడ్ బై చెప్పడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సెంటిమెంట్ గా మారింది. అక్కడ పోటీ చేసేందుకు ఎవరు ముందుకు రాని పరిస్థితి నెలకొంది.

# మరో వివాదంలోమంచు ఫ్యామిలీ

**తిరుపతి :** మంచు మోహన్ బాబు, మంచు విష్ణు మరోసారి వార్తల్లోకి ఎక్కారు. తిరుపతి లో మోహన్ బాబు యూనివర్సిటీ వద్ద ధర్నా చేస్తున్న ఎస్ ఎఫ్ ఐ సంఘం వాళ్ళను కిడ్నాప్ చేయించారని మోహన్ బాబు, మంచు విష్ణు, సతీష్ లపై తిరుచానూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. రీసెంట్ గానే రేణుగుంట విమానాశ్రయం లో పోలీసులు సతీష్ ని అదుపులోకి తీసుకున్నారు. మరి ఇప్పుడు మోహన్ బాబు, మంచు విష్ణులను కూడా అదుపులోకి తీసుకుంటారో లేదో చూడాలి. పూర్తి వివరాల్లోకి వెళ్తే మోహన్ బాబు యూనివర్సిటీ లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని చాలా కాలం నుండి ఆరోపణలు వస్తున్న సంగతి తెలిసిందే. మోహన్ బాబు చిన్న తనయుడు మంచు మనోజ్ కూడా ఈ విషయం పై పెద్ద పోరాటమే చేసాడు. కొట్లాట వరకు వెళ్లి పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది.అయితే రీసెంట్ విద్యార్థి సంఘాలు కూడా మోహబ్ బాబు యూనివర్సిటీ ఎదుట ధర్నాలు చేయడం మొదలు పెట్టాయి. విద్యార్థుల



నుండి అన్యాయంగా అధిక ఫీజులు వసూలు చేసారని, తక్షణమే వాళ్లకు ఆ ఫీజులను తిరిగి చెల్లించాలని నేతలు డిమాండ్ చేశారు. దీంతో ఆగ్రహించిన మోహన్ బాబు తన బౌన్సర్ల చేత వాళ్ళను కిడ్నాప్ చేయించినట్టు తెలుస్తోంది. కారులో వచ్చిన మోహన్ బాబు బౌన్సర్లు సినీ ఫక్కీలో విద్యార్థుల సంఘాల నేతలను ఎక్కించుకొని, మోహన్ బాబు ఫామ్ హౌస్ లో బంధించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే మోహన్ బాబు ఫామ్ హౌస్ కి వెళ్లి విద్యార్థుల సంఘం నేతలను విడిపించి బౌన్సర్లను అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియా లో బాగా వైరల్ అయ్యాయి. అయినప్పటికీ ఈ వ్యవహారం పై మోహన్ బాబు ఎలాంటి రెస్పాన్స్ కూడా ఇవ్వలేదు.విద్యార్థుల నుండి అక్రమంగా వసూలు చేసిన అదనపు ఫీజులను తిరిగి చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ మోహన్ బాబు పట్టించుకోకపోవడం తో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు.ఈ నేపథ్యం లో వాళ్ళ బాధను అర్థం చేసుకున్న ాఈఎ సంఘం, మరియు ఇతర విద్యార్థుల సంఘాలు యూనివర్సిటీ వద్ద ధర్నా చేపట్టి విద్యార్థుల బాధని మోహన్ బాబు కి అర్థం చేసే ప్రయత్నం చేశారు. అలాంటి వాళ్లకు సర్దిచెప్పి పంపాల్సింది పోయి, అహంకారంతో ఇలా కిడ్నాప్ చేయడం అమానుషం అంటూ సోషల్ మీడియా లో నెటిజెన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## 140 మీటర్ల వెడల్పుతోనే అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు

ఓఆర్ఆర్ (అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు) భూసేకరణ విషయంలో కొద్ది రోజులుగా రైతులు ఆందోళన చెందుతున్నారు. 140 మీటర్ల వెడల్పుతో రహదారి నిర్మిస్తారని ప్రతిపాదనల్లో ఉంటే గెజిట్ నోటిఫికేషన్‌లో 250 మీటర్లుగా పేర్కొనడంతో వారిలో అలజడి మొదలైంది. అధికారుల చుట్టూ తిరుగుతూ ఫిర్యాదులు చేస్తున్నారు. ఆందోళనలకూ సిద్ధమయ్యారు. ఇది ముందు జాగ్రత్త కోసమేననీ 140 మీటర్ల వెడల్పుతోనే ఓఆర్ఆర్ నిర్మిస్తామని అధికారులు స్పష్టత ఇస్తున్నారు.

**3ఏ నోటిఫికేషన్ ప్రక్రియ పూర్తవకుండా**

సాధారణంగా 3ఏ నోటిఫికేషన్ ప్రక్రియ పూర్తవకుండా భూమి సర్వేకు అధికారులకు హక్కు ఉండదు. దీంతో కొలతలు తీసి సరిహద్దులు వేయలేరు. జీపీఎస్‌పై ఆధారపడాల్సిందే, ఆందోళన అవసరం లేదు. 140 మీటర్ల వెడల్పును జీపీఎస్ ప్రామాణికంగా తీసుకుని సరిహద్దులు నిర్ధారిస్తే క్షేత్ర స్థాయిలో కొన్నిచోట్ల 5-10 మీటర్లు తేడా వచ్చే వీలుంది. ఇలాగైతే ప్రక్రియ మళ్లీ మొదటి నుంచి చేయాల్సిందే. దీంతో ప్రాజెక్టు మరో ఏడాది ఆలస్యం అవుతుంది. ఈ సమస్య రాకుండా ముందు జాగ్రత్తగా నోటిఫికేషన్‌లో 250 మీటర్లని ప్రస్తావించారు. అభ్యంతరాల ప్రక్రియ పూర్తయి సర్వే చేశాక 140 మీటర్లకే క్షేత్రంలో కొలత వేసి సరిహద్దులు నిర్ణయించి ఆ మేరకే భూమి తీసుకుంటారు. ఈ విషయం తుది నోటిఫికేషన్‌లో పొందుపరుస్తారు

**అన్నదాతల కలవరం**

ఓఆర్ఆర్ నిర్మాణానికి కంచికచర్ల, వీరులపాడు, జి.కొండూరు, మైలవరం మండలాల్లో 18 గ్రామాల్లో 1,798 సర్వే నంబర్లలో 1,416.31 హెక్టార్లు సేకరించనున్నారు. జనవరి 5న విడుదలైన గెజిట్ నోటిఫికేషన్‌లో 140కు బదులుగా 250 మీటర్ల భూసేకరణ అని ఉంది. 140 మీటర్లే ఎక్కువనీ, 250 మీటర్లు తీసుకుంటే నష్టపోతామనీ, విలువైన పంటలు పండే భూమి కోల్పోయి జీవనోపాధి ప్రశ్నార్థకం అవుతుందని రైతులు వాపోతున్నారు. గ్రామసభలు, ప్రజా విచారణ చేపట్టకుండా, భూ యజమానులను సంప్రదించకుండా నిర్ణయించారని చెబుతున్నారు. ప్రారంభంలో ఈ రింగ్ రోడ్ 70 మీటర్ల వెడల్పుతో: ప్రారంభంలో ఈ రింగ్ రోడ్ 70 మీటర్ల వెడల్పుతో ఉండాలని మోర్త్ ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఆమోదం తెలిపింది. ఆ ప్రణాళిక ప్రకారం ప్రాజెక్టు ఖర్చు రూ.16,310 కోట్లుగా నిర్ణయించారు. ఇందులో సివిల్ పనులకు రూ.12,995 కోట్లు, 1,702 హెక్టార్ల భూసేకరణకు రూ.2,665 కోట్లు, 124 హెక్టార్ల అటవీ భూముల సేకరణకు రూ.150 కోట్లు, పర్యావరణ అనుమతులకు రూ.200 కోట్లు, ఇతర వ్యయాలకు రూ.300 కోట్లు కేటాయించారు.

**ఇరువైపులా సర్వీసు రోడ్లు**

ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఓఆర్ఆర్‌కు అనుమతిచ్చినప్పుడు కేవలం లోపలివైపు (రాజధాని ప్రాంతంవైపు) మాత్రమే సర్వీస్ రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఓఆర్ఆర్‌కు బయటివైపు అవసరం లేదని పేర్కొంది. అప్పుడు దీనిపై సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రితో చర్చించారు. ఇరువైపులా సర్వీసు రోడ్లు ఉంటేనే ఓఆర్ఆర్‌కు ఆనుకొని ఉండే గ్రామాలు, పట్టణాలకు చెందినవారు సులువుగా రాకపోకలు సాగించగలరని ఆయన పేర్కొన్నారు. దీంతో ఇరువైపులా సర్వీసు రోడ్ల నిర్మించనున్నారు.

## తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారం ఏం చేద్దాం!

-మొదటిపేజీ తరువాయి

వచ్చారు. దీనికోసం అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. కిందిస్థాయిలో తెదేపా, జనసేన క్యాడర్ మధ్య చిచ్చుపెట్టేలా వైకాపా చేస్తున్న కుట్రలకు చెక్ పెట్టేలా పలు నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. త్వరలో ఖాళీ కానున్న 4 రాజ్యసభ స్థానాలపైనా చంద్రబాబు, పవన్ ప్రాథమికంగా చర్చించినట్లు తెలుస్తోంది. పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపైనా సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిసింది.

ముఖ్యమంత్రి చంద్రబాబును ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేడు ప్రత్యేకంగా కలిశారు. సీఎం - డిప్యూటీ సీఎంల ఏకాంత భేటీ రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దాదాపు రెండున్నర గంటల పాటు ఏకాంతంగా సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న తాజా రాజకీయ పరిణామాలపై వీరి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. కుల రాజకీయాలను రెచ్చకొడుతూ వైఎస్సార్సీపీ చేసే కుట్రలను కలసికట్టుగా ఎదుర్కొనే వ్యూహంపై ఇద్దరు అధినేతల భేటీలో చర్చించారు. పార్టీ ట్రాప్‌లో పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని నేతలిద్దరూ నిర్ణయానికి వచ్చారు. దీని కోసం అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులు వైఎస్సార్సీపీ కుట్రల ఉచ్చులో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పైనా నేతల సమాలోచనలు జరిపారు. కింది స్థాయిలో తెలుగుదేశం-జనసేన క్యాడర్ మధ్య చిచ్చుపెట్టేలా వైఎస్సార్సీపీ చేస్తున్న కుట్రలకు ధీటుగా చెక్ పెట్టే దిశగా పలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలో ఖాళీ కానున్న 4 రాజ్యసభ స్థానాలపైనా ఇరు పార్టీల అధినేతలు ప్రాథమికంగా చర్చించినట్లు సమాచారం. పెండింగ్ నామినేటెడ్ పదవుల భర్తీ పైనా ఇరువురు అధినేతలు ఓ అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

**వైఎస్సార్సీపీ నేతల ట్రాప్‌లో పడొద్దు**

మరోవైపు వైఎస్సార్సీపీ కుట్ర రాజకీయాల విషయంలో ఇప్పటికే టీడీపీ శ్రేణులను సీఎం చంద్రబాబు అప్రమత్తం చేశారు. వైఎస్సార్సీపీ నేతల ట్రాప్‌లో పడొద్దని నేతలను హెచ్చరించారు. అలాగే ఫిబ్రవరి 2న జరిగిన జనసేన కార్యవర్గ సమావేశంలో వైఎస్సార్సీపీ రాజకీయ కుట్రల గురించి వివరించిన పవన్ కల్యాణ్ జాగ్రత్తగా ఉండాలని పార్టీ నేతలను హెచ్చరించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఇంత జరుగుతున్నా చాలామంది మాట్లాడటంలేదని మండిపడ్డారు. వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాన్ని ఎందుకు తిప్పి కొట్టడం లేదని నేతలను ప్రశ్నించారు. మహిళల విషయాలలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఆడపిల్లలకు తమ చేయి తగిలినా రేప్ చేశారని ప్రచారం చేస్తారన్నారు. అన్నింటికీ తానే మాట్లాడితే ఇక ఎమ్మెల్యేలు, మంత్రులు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు ఎందుకని ప్రశ్నించారు.

**త్వరలో 32 మందితో క్రమశిక్షణ కమిటీ**

నేతలను వారి కుటుంబ సభ్యులను ఇష్టం వచ్చినట్టు మాట్లాడతారని జాగ్రత్తగా ఉండాలని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. సిద్ధాంత, సబ్జెక్ట్ పరంగా మాట్లాడాలని సూచించారు. త్వరలో 32 మందితో క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు చేస్తామన్న పవన్ జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీలో మార్పులు చేస్తామన్నారు. వ్యక్తిగత వ్యవహారాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, తమ వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని పవన్ అన్నారు. శాంతి భద్రతల సమస్యలు రాకుండా చూడాలన్న అధినేత భౌతిక దాడులు జనసేన విధానం కాదన్నారు. విమర్శలకు విషయంతోనే సమాధానం చెబుదామన్నారు.

## వ్యవసాయ శాఖకు అదనపు నిధులు కేటాయించండి

-మొదటిపేజీ తరువాయి



చర్చించారు. రైతుల ఆదాయం పెంపు, వ్యవసాయ ఉత్పాదకత వద్ధి, ఆధునిక సాంకేతికత అమలు, పశు సంవర్ధక రంగ విస్తరణ వంటి అంశాలకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వ్యవసాయ, అనుబంధ శాఖల పరిధిలో ముఖ్యమైన కార్యాలయ భవనాలు, మౌలిక వసతుల నిర్మాణం, కొనసాగుతున్న మరియు ప్రతిపాదిత ప్రాజెక్టుల అమలుకు అదనపు నిధులు అవసరమని వివరించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల కోసం అదనపు బడ్జెట్ కేటాయింపులు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. ఈ విజ్ఞప్తిపై ఆర్థిక మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారు సానుకూలంగా స్పందిస్తూ, రైతు సంక్షేమం, వ్యవసాయ, పశుసంవర్ధక రంగాల అభివద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తుందని భరోసా ఇచ్చారు. రాబోయే బడ్జెట్‌లో ఈ రంగాలకు తగిన నిధులు కేటాయించే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సున్నకల్లహట్టి గ్రామంలో తాగునీటి సమస్యకు పరిష్కారం

– ప్రజల కృతజ్ఞతలు



**సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 4 :** అమరాపురం మండలంలో శివరం పంచాయతీ -- సున్నకల్లహట్టి గ్రామంలో తాగునీటి కొరత సమస్యను గమనించిన నాయకులు తక్షణమే స్పందించారు. గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు బోర్‌వెల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమానికి గ్రామస్థులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా సత్యసాయి జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేసిన సహకారం పట్ల ప్రజలు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.పూజా కార్యక్రమంబోర్‌వెల్ ఏర్పాటుకు గుర్తుగా గ్రామంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమానికి అమరాపురం మండల సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎన్. గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు రత్నమ్మ, నరసింహమూర్తి, కన్వీనర్ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, క్లస్టర్ చన్నప్ప, మంజు, తారక్, జడ్పిటిసి స్వరక్క, నరసింహమూర్తి, జయకుమార్ డీలర్, అధ్యక్షులు తిప్పేస్వామి, రఘు, గురువప్ప ఆలదపల్లి, మాజీ సర్పంచ్ పాండు, శివరాం పంచాయతీ కూటమి సభ్యులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ విధానాల గురించి విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమం




**చాగలమర్రి ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి న్యూస్ :** చాగలమర్రి ప్రభుత్వ వైద్యశాల నందు విధులు నిర్వహిస్తున్నటువంటి కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సురేంద్ర బాబు అధ్వర్యం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు నోటి క్యాన్సర్ వ్యాధి లక్షణాలు వివరించి, ముక్యం గా ఆడవారి లో వచ్చే రొమ్ము క్యాన్సర్ మరియు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ గురించి అవగాహన కల్పిస్తూ రొమ్ము క్యాన్సర్ కి సంబంధించిన స్వీయ పరీక్ష విధానంని ప్రతి ఒక్కరు చేసుకుంటూ వుండాలి అని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం సిహెచ్ గార్లెట్, ఆశ కార్యకర్తలు సరళ, పుష్పలత మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# లారీ అసోసియేషన్ దగ్గర రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి న్యూస్:** ఆళ్లగడ్డ పట్టణంలోని లారీ అసోసియేషన్ దగ్గర రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే పెట్రోలింగ్ సిబ్బంది కలిసి లారీ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై సూచనలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా హైవే పెట్రోలింగ్ ఆఫీసర్ విజయ్ మాట్లాడుతూ వాహనాలను వేగంగా నడపకూడదని మద్యం తాగి డ్రైవింగ్ చేయకూడదని ఆపోజిట్ డైరెక్షన్లో డ్రైవింగ్ చేయరాదు . పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయాలిలారీ డ్రైవర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలోహైవే పెట్రోలింగ్ ఆఫీసర్ విజయ్, భాషా, షరీఫ్‌నేషనల్ హైవే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేస్తున్న ఎంఈఓ




**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ ఫిబ్రవరి 04 :** చాగలమర్రిలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు పంపిణీ చేసిన క్రీడా పరికరాలను (స్పోర్ట్స్ కిట్) బుధవారం ఎంఈఓ శేషశయనారెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎం జీవయ్య, సిఆర్పి కొండయ్య, పి ఈ టి శ్రీనాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు నర్సిరెడ్డి,మహబూబ్ బాషా, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రోళ్ల మండలంలో జిల్లా పరిషత్ అధ్యక్షుల ఎన్నికలు

**రోళ్ల, (ప్రజా జ్యోతి)ఫిబ్రవరి 4: సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం రోళ్ల మండలంలో జిల్లా పరిషత్ అధ్యక్షుల ఎన్నికలు ఘనంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో హుల్లికుంట ఎంపీటీసీ సుమ ఏకగ్రీవంగా అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. అదే విధంగా గుడ్డగురికి ఎంపీటీసీ లింగరాజు, రొల్ల 1వ ఎంపీటీసీ సౌమ్య ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. నాయకుల సందేశం అధ్యక్షురాలు సుమ, ఉపాధ్యక్షులు లింగరాజు, సౌమ్య మాట్లాడుతూ--- ఈ అవకాశాన్ని కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు పెద్ద రెడ్డి మిధున్ రెడ్డి, పార్లమెంట్ అబ్జర్వర్ రమేష్







రెడ్డి , జిల్లా అధ్యక్షులు ఉషా చరణ్ , మడకశిర సమన్వయ కర్త ఈరలకప్ప , డైనమిక్ లీడర్ రొల్ల జడ్పిటిసి బి. అనంతరాజు మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అభివృద్ధి హామీ"మాకు లభించిన కాలపరిమితిలో శక్తి వంచన లేకుండా అభివృద్ధి కార్యక్రమాలను అహర్నిశలు కొనసాగిస్తాం" అని వారు స్పష్టం చేశారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేద్దాం!!

మోడీ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం..!

సమ్మె కరపత్రాలు విడుదల

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

**అన్నమయ్య జిల్లా ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి :** నరేంద్రమోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ ఎజెండాను మరింతనిర్దాక్షిణ్యంగాఅమలుజరుపుతున్నారని 2025 నవంబర్ 21వ తేదీ నుండి 4 కార్మిక కోడ్లను అమలు చేయాలని పూనుకోవడాన్ని నిరసిస్తూ ఫిబ్రవరి 12న కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు.బుధవారం రాయచోటి మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ కార్మికులు పోరాడి, అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నిటినీ రద్దు చేయాలని మోడీ భావించారని. రాజ్యాంగ స్ఫూర్తినీ, సుప్రీం కోర్టు తీర్పులనూ, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్గదర్శకాలన్నిటిని భూస్థాపితం చేయాలని మోడీ ప్రభుత్వం ఉన్నదన్నారు.కార్మికుల్ని కట్టుబానిసలుగా మార్చాలనుకున్నారు. నాలుగు కార్మిక కోడ్ల అమలు ప్రాథమిక హక్కులన్నింటికీ సవాలుగా మారనున్నది. కార్మిక కోడ్లు అమలులోకి వస్తే 8గం॥ల పనిదినం, కనీస వేతనాలు, సామాజిక భద్రత, సంఘం పెట్టుకునే హక్కు సంఘాల రిజిస్ట్రేషన్లు, సంఘాల గుర్తింపు, సమిష్టి బేరసారాల హక్కు, సమ్మె హక్కు, ఆందోళనలు చేసే హక్కు అన్నీ తీవ్రమైన ప్రమాదంలో పడిపోతాయన్నారు అసంఘటితరంగ కార్మికులు 90 శాతం ఉన్నారు. జిడిపిలో వీరి వాటా 45% ఉంది. అయినప్పటికీ, కార్మిక కోడ్లలో అసంఘటిత కార్మికులకు సంబంధించిన ఊసే లేదు. గతంలో, ఒక కాంట్రాక్టర్ దగ్గర 20 మంది కార్మికులు పని చేస్తుంటే లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ఇప్పుడు ఈ సంఖ్యను 50కి పెంచారు. దీనివల్ల ఎటువంటి లైసెన్స్ లేకుండానే కాంట్రాక్టర్ తన 'హవా' కొనసాగించే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ దాడి ప్రాథమిక హక్కులపై జరిగేదే తప్ప మరొకటి కాదు. అందుకే 4 కార్మిక కోడ్లను రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దేశంలో మొత్తం పౌరహక్కులపైనే తీవ్రమైన దాడి జరుగుతోంది. కార్మికవర్గ హక్కులపై జరుగుతున్న దాడిని దీనిలో భాగంగానే చూడాల్సి ఉంటుందన్నారు



. కనీస వేతనం 26వేలు అమలు చేయాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మున్సిపాలిటీలలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, ఏఐటీయూసీ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి బత్తల రమణ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కో కన్వీనర్ నేలపాటి శ్రీనివాసులు,మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు,, శివ,శేషయ్య, వెంకటేష్,రాచ రాయుడు, కృష్ణయ్య, మురళి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సారూ ....

# అర్ధరాత్రి బయటకు పొమ్మంటే ఎక్కడికెళ్లాలి.?

ఆసుపత్రిలో రోగుల అటెండర్ లను పడుకొనివ్వడం లేదు

బయటకు వెళ్లాలని ఓ హెడ్ నర్స్ గెంటివేస్తోంది

పాకెట్లో పైసా లేనోళ్లు ప్రభుత్వ ఆసుపత్రిని నమ్ముకువస్తే ఇలానా ఏడిపించేది?

ఇది ధర్మాసుపత్రా లేక అధర్మ ఆసుపత్రి? మీరే చెప్పండిసార్

**మదనపల్లె ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా, మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి వేళ రోగుల అటెండర్లు ఎవరూ పడుకో కూడదని బయటకు డ్యూటీ హెడ్ నర్స్ గెంటేస్తోందని రోగుల అటెండర్లు కన్నీటి పర్వంతం అయ్యారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ మండలాల నుంచి ప్రసవ నొప్పులతో బాధపడుతున్న మహిళలు మంగళవారం వైద్యం పొందేందుకు వచ్చారు.వార్డుల్లో మహిళలను అడ్మిట్ చేసుకుని వారి అటెండ్లను ఆసుపత్రి వరండాలో పడుకుంటే ఇక్కడ పడు



కోవద్దని రాత్రి 11 గంటలకు బయటకు గెంటేయడంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. గత నెల ఓమహిళను ఆసుపత్రి వరండాలో పడుకొనేకుండా బయటకు గెంటేయడంతో ఆమె ఆరు బయట పడుకుని చలికి తట్టుకోలేక ప్రాణాలు విడచిన ఘటన జరిగి నెల కూడా తిరగకే మళ్ళీ జిల్లా ఆస్పత్రిలో



అటెండర్లు పడుకో కూడదని హెడ్ నర్స్ మంగళవారం రాత్రి హుకుం జరిచేయడం వివాదానికి దారి తీసింది.ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్ స్పందించి అమాయకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న హెడ్ నర్స్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.

# కేసీ కెనాల్ చివరి ఆయకట్టు వరకు రైతులకు నీటిని ఇస్తాం

--ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**దొర్నిపాడు ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి న్యూస్ :** దొర్నిపాడు సమీపం లోని కే.సి.కెనాల్ 24 వ లాక్ ను బుధవారం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలోని కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు చివరి ఆయకట్టు వరకు నీటిని ఇస్తామని తెలిపారు. వైసీపీ నాయకులు పోతిరెడ్డిపాడు రిజర్వాయర్ వద్దకు వెళ్లి ఏం సాధిస్తారని ఎమ్మెల్యే అఖిలప్రియ ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల వల్ల ఇప్పుడు వైసీపీ నేతలకు ప్రాజెక్టులు గుర్తుకు వచ్చాయా అంటూ ప్రశ్నించారు. తమ ప్రభుత్వ హయాంలో ఏ రైతు నష్టపోయేది ఉండదని స్పష్టం చేశారు. కాలువలలో నీరు పుష్కలంగా ఉందని కొన్ని కాలువల్లో ఏ రోజు నీటిని చూడని రైతులు కూడా ఈరోజు నీటిని చూస్తున్నారని ఎమ్మెల్యే అఖిలప్రియ స్పష్టం చేశారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు పైఅంబటి రాంబాబు చేసిన వికృత చేష్టలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తీవ్రంగా ఖండించారు.ఇంత జరుగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిడిపి కార్యకర్తలను సంవవమనం పాటించాలని కోరడం ఆయన నీతి నిజాయితీలకు పరాకాష్ట అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వ్యాఖ్యానించారు.


# నంద్యాల తెలుగు గంగ ఆఫీస్ లో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రెస్ మీట్



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడు డబ్ల్యూ ఏ, ఎం ఐ, మరియు సంబంధిత నీటి సంఘాల వారితో రేపు మీటింగ్ పెట్టుకుంటుంటే, ఇక్కడ వైసిపి నాయకులు పోతిరెడ్డిపాడు దగ్గర మీటింగ్ ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆ రైతుల గురించి అంతగా ఆలోచించే వైసీపీ నాయకులకు నేను ఒకటే ప్రశ్నిస్తున్నాను, పోతిరెడ్డిపాడు దగ్గరికి వెళ్లే వైసిపి నాయకులు రైతుల పొలాలు స్థలాలు కబ్జా చేయని వారు ఎవరైనా ఉన్నారా ఉంటే నీటిపై ఒట్టు వేసి చెప్పమని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సవాల్ విసరడం జరిగింది.ఆళ్లగడ్డలో శిల్ప వెంచర్ అంటూ కేసీ కెనాల్ కాలువను పూడ్చివేసి రైతులను ఇబ్బందుల గురిచేసి శిల్ప వెంచర్ కట్టడం జరిగిందని అలాగే నంద్యాలలో వైసీపీ నాయకులు విజయ డైరీలో రైతులను ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని, ఈరోజు వీళ్లు రైతుల గురించి ఆలోచించి పోతిరెడ్డిపాడు దగ్గరకు వెళ్తున్నారా అని ప్రశ్నించడం జరిగింది.లిఫ్ట్ ఇరిగేషన్ మొదలుపెట్టింది వైసిపి హయాంలో అని దీని కోసమని కెసిఆర్ దగ్గరకు మీరు ఎన్నోసార్లు వెళ్లి డిన్నర్లు భోజనాలు రోజాతో వడ్డించుకుని తినడం చేయడం జరిగిందని, ఈ సమయంలోనే హరీష్ రావు కేంద్రానికి ఈ ప్రాజెక్టు వద్దు అని లేఖ రాశారని తెలిపారు..రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అంటూ మాట్లాడుతున్నారు అనంతపూర్, చిత్తూరుకి మీరు వెళ్లదని అసలు ఎన్ని జిల్లాలకు నీరు వస్తుందో మీకు తెలుసా, అసలు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి వైసిపి నాయకులకు తెలిసి ఉంటే నాతో మాట్లాడడానికి ఎవరైనా వస్తే నేను డిబెట్ కి సిద్ధం అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేశారు.

# ప్రజాస్వామ్య పరిరక్షకుడు చంద్రబాబు. అరాచకాల ప్రోత్సాహకుడు.జగన్

## .గడ్డం రామాకృష్టారెడ్డి



**కోవెలకుంట్ల పిబ్రవరి = 4 ప్రజా జ్యోతి :** వైసిపి అరాచక పాలన వల్ల దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికై అనుక్షణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తప్పిస్తుంటే జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ నాయకులు ఆయన దగ్గర మెప్పు పొందడానికి ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి చంద్రబాబు నాయుడు గారిపై అసభ్యంగా దూషిస్తూ అనవసరమైనటు వంటి సమస్యలు సృష్టిస్తూ రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చ డానికి ప్రయత్నిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య దర్శి గడ్డం రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. గుజరాత్ మహారాష్ట్ర తమిళనాడు లాంటి అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు వెళ్లే పెట్టుబ డులు కూడా ఏపీకి తరలిస్తూ చంద్రబాబు నాయుడు అహర్ని శలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయ డానికి కృషి చేస్తున్నారని కానీ వైసిపి రాక్షస సం స్కృతి విడనా డటం లేదని సొంత రాష్ట్రం అభివృద్ధి చెందడాన్ని కూడా ఓర్వలేని జగన్మోహన్ రెడ్డి పక్క రాష్ట్రంలో కూర్చొని ఇక్కడ తన తాబేదారులతో అరా చకాలు సృష్టిస్తూ పెట్టుబ డులని ఆగిపోయేలా చేసే దుష్టపన్నాగం పన్నుతున్నారని ప్రజలు గమనిస్తున్నారని గడ్డం రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని విధాలగా దిగజార్చి 151 సీట్ల నుండి 11 సీట్లకు ప్రజలు పడగొట్టారని ఇంకా బుద్ధి లేకుండా నీచ సంస్కృతిని నమ్ముకుంటే కేవలం ఒక్క సీటు కూడా రాదని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డికి హితవు పలికారు. ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగాన్ని రక్షించడమే లక్ష్యంగా చంద్రబాబు నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రులు నారా లోకేష్ పవన్ కళ్యాణ్ బీసీ జనార్ధన్ రెడ్డి తమకాలన్నంత ఏపీ అభివృద్ధికై వినియోగి స్తుంటే.. వైసిపి నాయకులు కేవలం అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా కుటిల నీతి ప్రదర్శిస్తున్నారని ఇకనైనా పంథా మార్చుకుని ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చి ప్రజల మెప్పు పొందాలని అంతేగాని అరా చకాలు సృష్టిస్తూ ఉంటే ఊరుకోబమని ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబెడతామని ఈ సందర్భంగా గడ్డం రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు

# నేడు ఛలో పోతి రెడ్డి పాడూ ను విజయవంతం చేయండి



## వై సీ పీ కాటసాని రామిరెడ్డి

**కోవెలకుంట్ల పిబ్రవరి =4 ప్రజా జ్యోతి :** వైసిపి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నేడు జరగబోయే ఛలో పోతిరెడ్డి పాడు కార్యక్రమాన్ని విజవంతం చెయాలని ఆయన కోరారు కోవెలకుంట్ల మండల వైసిపి ప్రధాన నాయకులు బివి నాగార్జున రెడ్డి గారు కాట సాని పిలుపు మెరకు బివి నాగార్జున రెడ్డి అధ్వర్యంలో పోతిరెడ్డిపాడు కార్యక్రామానికివైసీపీ నాయకులు కార్యకర్తలు మహిళలు వైయస్ అభిమానులు అందరూ పాల్గొని ఛలో పోతిరెడ్డి పాడూ కార్యక్రామాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమా నికి బనగానపల్లె నియోజకవర్గం లోని మండలనాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున తరలి రావాలని ఆయన కొరారు

# MBA యూనివర్సిటీలో అక్రమాలు ను ప్రశ్నించిన ఎస్ఎఫ్ఐ నాయకులను కిడ్నాప్ చేస్తారా

## ఇది ఎక్కడి న్యాయం అండి మోహన్ బాబు గారు :DYFI బద్వేల్




**గోపవరం ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి న్యూస్) :** తిరుపతి లో మోహన్ బాబు యూనివర్సిటీ లో అక్రమాలు జరుగుతు న్నాయని వాటిని వెలికితీయాలని విద్యార్థులకు న్యాయం చేయాలని గత కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్న నాయకుల పైన మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం మోహన్ బాబు,అతని కుమారుడు మంచు విష్ణు ఆదేశాలతో ాఖీ× నాయకులు తిరుపతి కలెక్టరేట్ వద్ద ఆందోళన చేయడానికి వెళ్తున్న వారిని ాఖీ× తిరుపతి జిల్లా కార్యదర్శి అక్బర్ ను,ఎస్వీ యూనివర్సిటీ నాయకులు వినోద్ లను దారిలో అడ్డగించి మోహన్ బాబు యూనివర్సిటీ బౌన్సర్లు కిడ్నాప్ చేయడం జరిగిందని కిడ్నాప్ చేసిన వారిని వెంటనే విడిచిపెట్టాలని కిడ్నాప్ కు పాల్పడిన వారి పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఇఖీ×బద్వేల్ పట్టణ కమిటీ డిమాండ్ చేశారు బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మస్తాన్ షరీఫ్ ఆదిల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో తప్పును ఎత్తిచూపే అధికారం అందరికీ ఉన్నదని ఆ తప్పును సరిదిద్దుకోవాలె కానీ ఇలా దాడులు,కిడ్నాప్ లకు పాల్పడటం దారుణం అన్నారు.మోహన్ బాబు యూనివర్సిటీ లో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని అనేక అక్రమాలు జరుగుతున్నాయని విద్యార్థులు అనేకమార్లు అందరి దృష్టికీ,కి విద్యార్థి సంఘాల నాయకులు దృష్టికి తెచ్చారని ఆ సమస్యలు పై మోహన్ బాబు యూనివర్సిటీ లో అక్రమాలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి అనేక మార్లు ా×ఖీఇతర విద్యార్థి సంఘాలు ఫిర్యాదులు చేయడం జరిగిందని అందుకు ఎస్ఎఫ్ఐ నాయకులు యూనివర్సిటీ కి వెళ్లి విచారణ చేస్తే కొన్ని నిజాలు బయట పడ్డాయి మోహన్ బాబు యూనివర్సిటీ లో అక్రమాలు జరిగాయని భారీ జరిమా నా విధించిన సంఘటనలు ఉన్నాయని అన్నారు.మోహన్ బాబు సినిమాలో విలన్ లాగానే నిజనీజితంలో కూడా విలనే అన్నారు.విద్యార్థి సంఘం నాయకులు అక్బర్,వినోద్ లకు ఏమి జరిగిన మోహన్ బాబు,కుమారుడు విష్ణు ఇద్దరిది బాధ్యత అన్నారు. తక్షణం కిడ్నాప్ అయినా వారిని విడిచిపెట్టాలని కిడ్నాప్ చేసిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని మోహన్ బాబు యూనివర్సిటీ లో అక్రమాలు వెలికి తీయాలని ఇఖీ× గా డిమాండ్ చేస్తున్నామని లేకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బద్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్ తదితరులు.

# సామూహిక వివాహాలకు సహాయం

## రెండు తాళిబొట్లు అందించిన టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్



**హోళగుంద, ఫిబ్రవరి 04,ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండల కేంద్రంలో మహాశి వరాత్రి పండుగను పురస్కరించుకుని శివ స్వాములు నిర్వహించ తలపెట్టిన సామూహిక వివాహాలకు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ ధనవంతు సహాయం అందించారు. హోళగుంద మండలానికి చెందిన శివస్వామి వారు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ ను పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల వివాహాలకు సహాయం అందించాలని కోరిన వెంటనే ఇద్దరు ఆడపిల్లల వివాహానికి అవసరమైన తాళిబొట్లు అందించారు.ప్రతి సంవత్సరం ఇదేవిధంగా పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల వివాహాలకు తాళిబొట్లు అందించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని ఈబీజీ గోవింద్ గౌడ్, రాజేంద్ర గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా శివస్వామి వారు మాట్లాడుతూ,దేవుడు ఈబీజీ గోవింద్ గౌడ్ కుటుంబంపై ఎల్లప్పుడూ కరుణ చూపాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో కొనసాగించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో శివస్వాములు, టీడీపీ సీనియర్ నాయకులు దిడ్డి నాగప్ప, దిడ్డి మలయ్య, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ నిధులతో మంచినీటి బోరు పనులకు భూమిపూజ



**కూనవరం, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి):** రానున్న వేసవి కాలంలో మంచినీటి ఎద్దడిని నివారించేందుకు ముందస్తు చర్యలలో భాగంగా పోలవరం జిల్లా కూనవరం మండలం అభిచర్ల గ్రామంలో మండల పరిషత్ నిధులతో మంచినీటి బోరు వేయుటకు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో రేగులపాడు ఎంపీటీసీ (వైస్ ఎంపీపీ) కొమరం పేటయ్య, స్థానిక సర్పంచ్ పాయం రాణితో కలిసి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా కొమరం పేటయ్య మాట్లాడుతూ, తన ఎంపీటీసీ పరిధిలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మండల పరిషత్ నిధులను ప్రాధాన్యత క్రమంలో వినియోగిస్తున్నామని తెలిపారు.ముఖ్యంగా మంచినీటి బోర్లు, రహదారులు, కల్వర్టుల మరమ్మతుల కోసం తనకు కేటాయించిన నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు.అలాగే, జనాభా ప్రాతిపదికన ఎన్ఆర్ఈజీఎస్ నిధులను మండల పరిషత్‌కు తక్షణమే కేటాయించాల్సిందిగా ప్రభుత్వ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కొమరం మోహన్‌బాబు, పాయం వెంకన్నబాబు, కొమరం ధర్మయ్య, సోడే ముకేష్, పాయం లక్ష్మి, కొమరం సుబ్బారావు, పాయం రాజమ్మ, కొమరం రాఘవయ్య పాల్గొన్నారు.

# రైతులకు జీవ ఎరువుల ప్రాధాన్యతపై అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు

## పంటల మార్పిడి, సమతుల్య ఎరువుల వినియోగంపై సూచనలు



**మడకశిర, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 4:** సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మడకశిర మండలం లోని చందక్ చర్ల, మరువపల్లి, ఛత్రం గ్రామాల్లో మొక్కజొన్న పంటలపై శాస్త్రవేత్తల బృందం క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించింది. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రామసుబ్బయ్య నేతృత్వంలో జరిగిన ఈ పరిశీలనలో రైతులకు జీవ ఎరువుల ప్రాధాన్యత, సమతుల్య ఎరువుల వినియోగం పై అవగాహన కల్పించారు.పంటలలో లేట్ విల్ట్, చార్కోల్ రాట్, టర్సికమ్ బ్లైట్, కాండపు పురుగు లక్షణాలను గుర్తించి, వాటి నియంత్రణకు శాస్త్రీయ సూచనలు అందించారు.టర్సికమ్ బ్లైట్ నివారణకు సాఫ్ మందును లీటరు నీటికి ఒక గ్రాము మోతాదులో పిచికారీ చేయాలి అని సూచించారు. పంట ఆరోగ్యం, నేల సారాన్ని కాపాడేందుకు పంటల మార్పిడి పాటించాలని, నూనె గింజలు--పప్పుధాన్యాలను సాగు చేయాలని రైతులకు సూచించారు. అదేవిధంగా జింక్ సల్ఫేట్ను ఎకరాకు పదికిలోల మోతాదులో మూడు సంవత్సరాలకు ఒకసారి నేలలో వేయాలని, డ్రిప్ విధానంలో సాగు చేస్తున్న రైతులు లిక్విడ్ ట్రైకోడెర్మా విరిడే వినియోగించుకోవాలని శాస్త్రవేత్తలు వివరించారు. వేసవి కాలంలో ట్రైకోడెర్మా విరిడే, పశువుల ఎరువు, వేపపిండి కలిపి పొలంలో వేయడం ద్వారా నేలలోని శిలీంధ్ర వ్యాధులు తగ్గి పంట దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ప్రకృతి సేద్య విభాగం అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం




**కనిగిరి ఫిబ్రవరి 4 ప్రజాజ్యోతి :** వాసవి జాగృతి ఇంటర్నేషనల్ క్లబ్ కనిగిరి చాప్టర్ సభ్యుల సమావేశం దేవకీ ప్లాజాలో జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులకు మాస్టర్ కార్డులు అందజేశారు. అనంతరం శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల మరియు వృద్ధుల ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న పాపాయ రంగమ్మ అనే శ్రవణ బాధితురాలికి రూ.12 వేల విలువైన హియరింగ్ ఎయిడ్‌ను క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ సోమిశెట్టి లక్ష్మీరాజ్యం దాతృత్వంతో అందజేశారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ, తొలి సేవా కార్యక్రమంగా వినికిడి లోపం గల వ్యక్తికి సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ చార్టర్ మెంబర్స్, కనమర్లపూడి లక్ష్మీ మోహన్, నీలిశెట్టి గురవయ్య, మునగా కిషోర్, మునగా శ్రీనివాస్, సోమిశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ వివరాలను క్లబ్ కార్యదర్శి తట్టవర్తి ధనలక్ష్మి తెలిపారు.

# డాక్టర్ డి. శ్రీనివాస్ మూర్తి జెండా ఊపి ప్రారంభించిన బస్సు

## ఫిబ్రవరి 5న అమరావతిలో రాష్ట్రస్థాయి నీటి సంరక్షణ సమావేశం



**మడకశిర, ప్రజా జ్యోతి ఫిబ్రవరి 4:** సత్య సాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రాష్ట్రస్థాయి సాగునీటి సంఘం అధ్యక్షుల సమావేశానికి బయలుదేరిన బస్సును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస్ మూర్తి జెండా ఊపి ప్రారంభించారు. ఫిబ్రవరి 5వ తేదీ గురువారం మధ్యాహ్నం 12:30 గంటలకు అమరావతి హైకోర్టు సమీపంలో జరగనున్న రాష్ట్రస్థాయి నీటి సంరక్షణ--భద్రత--భవిష్యత్తు సమావేశంలో పాల్గొనేందుకు మడకశిర నియోజకవర్గం సాగునీటి సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు ప్రత్యేక బస్సులో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు లక్ష్మీ నరసప్ప, ఈరన్న, డాక్టర్ కృష్ణమూర్తి, రంగస్వామి, ఇరిగేషన్ శాఖ డిఇ తిరుమలేశ్వర్ రెడ్డి, ఏఇ భార్గవ్ శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం



**కోవెలకుంట్ల పిబ్రవరి =4 ప్రజా జ్యోతి :** కోవెలకుంట్ల మండల ంలోని భీమునిపాడు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు భీమునిపాడు గ్రామం లో గల ఆయుష్ మన ఆరోగ్య మందిర్ సిబ్బంది కె.వేంకట భార్గవ్‌దీ నారాయణమ్మ ఆశ కార్యకర్తలులో కలిసి బుధవారం క్యాన్సర్ అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమం లో పాఠశాల హెడ్మాస్టర్ శివకుమార్ రాజు మరియు ఉపాధ్యాయులు ముందుగా క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం అంటూ కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కె.వెంకటభార్గవ్ విద్యార్థుల కు ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుండి ఎలారక్షించుకొవాలో అహగాహన కల్పించారు అనంతరం వారు మాట్లాడుతు ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోండి మందుల అవసరం తగ్గించుకోండి ఆహరమే ఔషదం వంటగదియే ఔషదశాల ఆరోగ్య కరమైన జీవనశైలి క్యాన్సర్ రహిత జీవితానికి రహదారి వారు అన్నారు

# 8 వ వార్షి కోత్సవ దినోత్సవం



**కోవెలకుంట్ల. (బనగానపల్లె) పిబ్రవరి =4 ప్రజా జ్యోతి :** బనగానపల్లె పట్టణం, నెహ్రూ సీబీఎస్సీ హై స్కూల్ నందు జరిగిన 8 వ వార్షికోత్సవ దినోత్సవం వేడుకలలో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి గారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించి, ప్రతిభావంతులను అభినందించారు అనంతరం అమే మాట్లాడుతు సాంస్కృతిక ఆటలు పిలలకు ఎంతో ఉల్లాసాని ఇస్తాయన్నారు కొనయాడారు

# నకిలీ ఎస్ఐ పేరుతో సైబర్ బెదిరింపులు.

**15 లక్షల రూపాయలు మోసం... ఇద్దరు నిందితుల అరెస్ట్**



**ఆళ్లగడ్డ డీఎస్పీ ఖ.ప్రమోద్ గారు**

**కోవెలకుంట్ల ఫిబ్రవరి =4 ప్రజా జ్యోతి :** నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ IPS గారి ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీసు అధికారి ఖ.ప్రమోద్ గారి పర్యవేక్షణలో కోవెలకుంట్ల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ. హనుమంత్ నాయక్ కోయిలకుంట్ల పోలీసు స్టేషన్ సైబర్ క్రైమ్ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేయడం జరిగింది.

నిందితులు :

1. చంద్రశేఖర్ ఏ అక్కపల్లి చంద్రశేఖర్, వయస్సు : 32 సంవత్సరాలు, తండ్రి: చెన్నయ్య, కులం- మున్నూరు కాపు, ఇంటి నెంబర్ 3-111, హన్వాడ గ్రామం మరియు మండలం, మహబూబ్ నగర్ జిల్లా. ప్రస్తుతము పాత బస్టాండు వెనక, జవహర్ నగర్ కాలనీ, జడ్చర్ల, తెలంగాణ రాష్ట్రం.
2. దాసరి సందీప్ కుమార్, వయస్సు 27 సం,,లు, తండ్రి: దాసరి బాలరాజు, కులం: మున్నూరు కాపు, డోర్ నెంబర్ 5-110/2, స్టేట్ బ్యాంకు వెనకాల, హన్వాడ, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రంజిల్లా పోలీసు కార్యాలయం ,నంద్యాల.APDCM nandyalpolice AndhraPradeshPolice APPOLICE100 #ipsofficer #APPolice

# మోసంలో ముందంజ ఫాస్ట్ ఫుడ్ సెంటర్

**పామిడి పోలీస్ కాంప్లెక్స్ లో ఉన్న మహేష్ రాజ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రజల్ని మోసం చేయడంలో మండలంలోని టాపర్.**



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** మండల కేంద్రంలో నివాసమున్న ఒక వ్యక్తి బుధవారం మధ్యాహ్నం ఫాస్ట్ ఫుడ్ తినడానికి వెళ్లాడు. రెండు గుడ్లు వేసి ఫాస్ట్ ఫుడ్ ఇవ్వమంటే అతని కళ్ళ ఎదురుగే ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకుడు ఒక గుడ్డు వేసి ఫాస్ట్ ఫుడ్ ఇచ్చాడు. ఎందుకు రెండు గుడ్లు వేయమంటే ఒక గుడ్డు వేసావని అడగగా నేను వేసింది రెండు గుడ్లు వంట చేసేది నేనా,నువ్వాకళ్ళు కనబడకుంటే అద్దాలు తెచ్చుకో అని అతనిని బెదిరింపు ధోరణిలో మాట్లాడాడు.అతను చేసేదేమీ లేక ఫాస్ట్ ఫుడ్ తినేసి నిర్వాహకుడు అడిగిన డబ్బు ఇచ్చి వెళ్లిపోయాడు.చిట్టచివరికి ఈ విషయం ఆ నోట ఈ నోటా పాకి చివరికి మీడియా దృష్టికి వెళ్ళింది. గతంలో కూడా ఓ విలేఖరి ఫాస్ట్ ఫుడ్ కోసం వెళ్లగా రెండు గుడ్డు వేయమంటే ఒక గుడ్డు వేసి రెండు గుడ్లకు డబ్బులు వసూలు చేశాడు. ఇక సామాన్యులకు ఎంతెంత మోసం చేస్తున్నాడో. ఈ విషయం పైన సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# జనారోగ్యమే ధ్యేయం: పోల్లూరు క్యాంపులో ముమ్మరంగా పారిశుధ్య పనులు!



**మోతుగూడెం , ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి):** మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అంటువ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు ఏపీ జెన్కో సివిల్ విభాగం నడుం బిగించింది. గత మూడు రోజులుగా పోల్లూరు క్యాంపు ప్రాంగణంలో పారిశుధ్య పనులను యుద్ధప్రాతిపదికన నిర్వహిస్తున్నారు.ఏపీ జెన్కో సివిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కొండబాబు, అసిస్టెంట్ ఇంజనీర్ పవన్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టారు.సివిల్ ఫోర్‌మెన్ సిహెచ్.రమేష్ దగ్గరుండి కాంట్రాక్ట్ కార్మికులతో క్యాంపు పరిసరాలను అద్దంలా తీర్చిదిద్దుతున్నారు.వర్షాలు మరియు వాతావరణ మార్పుల వల్ల దోమలు పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తగా అధికారులు పలు చర్యలు తీసుకున్నారు.నిల్వ ఉన్న నీటిలో దోమలు చేరకుండా కాలువల వెంబడి మందులు పిచికారీ చేయించారు.క్యాంపులోని ప్రతి ఇంటికి వెళ్లి బాత్‌రూమ్‌లలో సైతం క్రిమిసంహారక మందులను స్ప్రే చేయించడం విశేషం.క్యాంపులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించి, వైరస్ వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు వహించారు."ప్రజల ఆరోగ్యం మాకు ముఖ్యం. వాతావరణ మార్పుల వల్ల వ్యాధులు సోకకుండా ముందస్తుగా ఈ స్ప్రేయింగ్ మరియు క్లీనింగ్ పనులు చేపడుతున్నాం.క్యాంపు నివాసితులు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి."అని ఏపీ జెన్కో సివిల్ అధికారులు స్పష్టం చేశారు.అధికారులు స్వయంగా దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తుండటం పట్ల క్యాంపు నివాసితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జనారోగ్యం పట్ల ఏపీ జెన్కో అధికారులు చూపిస్తున్న శ్రద్ధను పలువురు అభినందిస్తున్నారు.

# పోరుమామిళ్ల యస్ ఐ గా హనుమంతు బాధ్యతలు

**గతములో పని చేసిన కొండారెడ్డి బద్వేలు కి బదిలీ**



**పోరుమామిళ్ల అర్బన్ ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోరుమామిళ్ల మండలము కొండా రెడ్డి బద్వేల్ అర్బన్ కి బదిలీ కాగా పోరుమామిళ్ల మండలానికి యస్ ఐ గా హనుమంతు బాధ్యతలు స్వీకరిం చారు ,తదనంతరం ఆయన మాట్లాడుతు మండల ములో అసాంఘీక కార్యకలాపాలు జరుగకుండా కట్టడి చేస్తానని ఆయన పేర్కొన్నారు ఎమైనా ప్రజా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# కలుషిత నీరే మా గతి.. పట్టించుకోని అధికారులు!

## S.T కాలనీలో నరకప్రాయంగా మారుతున్న జీవనం





**పోరుమామిళ్ల, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** పోరుమామిళ్ల మండల పరిధిలోని రంగసముద్రం పంచాయతీ శ్రా.ం కాలనీ మూడవ వీధిలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. గత 6 నెలలుగా ప్రధాన తాగునీటి పైప్‌లైన్లు పగిలి పోయి ఉన్నా, వాటిని బాగు చేసే నాథుడే కరువయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మురుగునీటిలోనే పైప్‌లైన్లు పగిలిన పైప్‌లైన్ల వద్ద గుంతలు ఏర్పడి, అందులోకి మురుగునీరు వచ్చి చేరుతోంది. ఆ ప్రాంతంలో పందులు, కుక్కలు స్వైరవిహారం చేస్తూ నీటిని మరింత అపవిత్రం చేస్తున్నాయి. దురదృష్టవశాత్తు, అదే పగిలిన పైపుల ద్వారా మురుగునీరు తాగునీటిలో కలిసి సరఫరా అవుతోంది. ఈ కలుషిత నీటినే తాగడం వల్ల కాలనీ వాసులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం పొంచి ఉంది.చెవిటోని ముందు శంఖం ఊదినట్టే..ఈ సమస్యపై కాలనీ వాసులు అనేకమార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. "అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వారి ప్రవర్తన చెవిటోని ముందు శంఖం ఊదినట్టుగా ఉంది తప్ప, కనీస చర్యలు తీసుకోవడం లేదు" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తక్షణ చర్యలు చేపట్టాలి పారిశుధ్యం పడకేసిన ఈ వీధిలో తక్షణమే పైప్‌లైన్ రిపేర్లు చేపట్టాలని, స్వచ్ఛమైన తాగునీరు అందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే, ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# అభివృద్ధి లో దూసుకుపోతున్న ఆమదాలవలస నియోజకవర్గం







- తాడివలస లో సుమారు 2 కోట్ల 85 లక్షలతో నిర్మించిన నూతన రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవి
- పొందూరు లో కోటి 70 లక్షలు నిధులతో నూతన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
- గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్దే ప్రధాన లక్ష్యం
- గ్రామాల ప్రగతికి రహదారులు ప్రాణాధారం
- ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా నాణ్యమైన రోడ్ల నిర్మాణాలు
- ప్రతీ పంచాయతీలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తా
- రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఎమ్మెల్యే కూన రవికుమార్

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుండే శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గం లో రోడ్ల నిర్మాణంలో నూతన అధ్యాయం ఆరంభమైందని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలం తాడివలస పంచాయతీలో 2 కోట్ల 85 లక్షల రూపాయలు తో ఆర్ ఎం బి రోడ్డు నుండి పి. హెచ్.సి వరకు , లచ్చయ్య పేట నుండి కావాలి గ్రామం వరకు నిర్మించిన పలు బీటీ రోడ్లను , పలు సీసీ రోడ్లను ,గుర్రాల పాలెం జంక్షన్ నుండి మల్లేష్ పేట వంకు సుమారు 44 లక్షలతో నిర్మించిన రోడ్డు నిర్మాణాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రారంభించారు.వీటితోపాటు పొందూరు మండలకేంద్రంలో స్తానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో కోటి 70 లక్షల నిధులతో నూతన డబుల్ రోడ్డు లైన్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ఆమదాలవలస నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు .కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన మరుక్షణం నుండే వందల సంఖ్యలో రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి నిర్మాణాలను పూర్తి చేసి ప్రారంబి ంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృదే ప్రభుత్వ ప్రద ఉద్దేశ్యమన్నారు. ముఖ్యంగా రహదారులు గ్రామాల ప్రగతికి ప్రాణాధారమని నాణ్యమైన రోడ్ల నిర్మాణం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. దీంతో వ్యవసాయ , వాణిజ్య కార్యకలాపాలకు కూడా ఊతం లభిస్తుందన్నారు .తాడివలస పంచాయతీ పరిధిలో ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న రోడ్ల సమస్యను పరిష్కరించగలిగినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. బీటీ రోడ్ల ప్రారంభంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం అవుతాయన్నారు. విద్యార్థులు , రైతులు , కార్మికులు ,వృద్ధులు అందరికీ ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అక్షరాలా అమలు చేస్తూ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ప్రతీ మండలం లో ,ప్రతీ పంచాయతీకి అవసరమైన రోడ్డు నిర్మాణాలు చేపట్టి మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా రోడ్లు , త్రాగునీరు , విద్యుత్ , విద్యా,వైద్య రంగాల్లో సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న కూన రవికుమార్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ ,తాడివలస సర్పంచ్ తమ్మినైన మణెమ్మ , రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మీ శ్రీనివాస రావు,టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు వందాన మురళీ ,ఏ.ఏం.సి మాజీ చైర్మెన్ అన్నెపు రాము ,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి,గోరింట సర్పంచ్ చింతాడ వాసుదేవరావు ,ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వర రావు , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, గుర్రాల సుమంత్ ,మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు, చోళ శ్రీనివాస రావు ,జనప్రియ కనస్ట్రక్షన్స్ కాంట్రాక్టర్ ఆరమిల్లి వెంకటేశ్వర రావు ,తండ్యాం సర్పంచ్ ప్రతినిధి కిలారి భాస్కర రావు , లోలుగు కామరాజు , బొడ్డేపల్లి సత్యం , తమ్మినేని శ్రీను , మేదరమెట్ల సుందర రావు ,ఆర్. ఏం.బి డి.ఈ ఆర్ గణపతి రావు ,జె.ఈ పి.టి రాజు, తమ్మినేని లక్ష్మణ రావు,సీపాన భాస్కరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మానసిక ఆరోగ్యం మరియు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం..



**చాగలమర్రి ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి న్యూస్ :** సామాజిక బాధ్యత (సిఎస్ఆర్ )కార్యక్రమాలలో భాగంగా రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌వే ప్రైవేట్ లిమిటెడ్ (ఎన్ హెచ్ - 40) సంస్థ ఆధ్వర్యంలో చాగలమర్రిలోని జెడ్‌పీహెచ్ బాలికల పాఠశాలలో బాలిక విద్యార్థినుల కోసం మానసిక ఆరోగ్యం మరియు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని "మేకింగ్ ది డిఫరెన్స్" సిఎస్ఆర్ బృందం నిర్వహించగా, మాసిక ధర్మం సమయంలో పాటించవలసిన పరిశుభ్రత చర్యలు, అపోహలను తొలగించడం, కిశోర ఆరోగ్య ప్రాధాన్యతపై విద్యార్థినులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా బాలిక విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్లు పంపిణీ చేయడంతో పాటు, సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన మాసిక పరిశుభ్రతపై ఇంటరాక్టివ్ అవగాహన సెషన్లు నిర్వహించారు.ఈ సిఎస్ఆర్ కార్యక్రమం ద్వారా రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌వే ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సమాజ సంక్షేమం, మహిళల ఆరోగ్యం మరియు సామాజిక బాధ్యత పట్ల తమ నిబద్ధతను మరోసారి చాటింది.

# 12న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : సి ఐ టీ యు



**డోన్ ప్రజా జ్యోతి :** ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు లేబర్ కోడ్స్ రద్దు- కార్మిక హక్కుల పరిరక్షణ కొరకు ఫిబ్రవరి 12న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు బి.మాణిక్యం శెట్టి,టి.శివరాం,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు బి.వెంకటేశ్వరమ్మ ఆశాలకు పిలుపునిచ్చారు.ఈ మేరకు బుధవారం కొత్తపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ సల్మాఖాతుమ్ కి పాతపేట ఆరోగ్య కేంద్రం నందు డేటా ఎంట్రీ ఆపరేటర్ అబ్దుల్ కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు నక్కీ శ్రీకాంత్,సీనియర్ నాయకులు పి.రామాంజనేయులు, మండల కో కన్వీనర్ బి.నాగమద్దయ్య పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని,ఆశాలు,కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ తో పాటు స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని,కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని, అన్ని రకాల సెలవులు, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని,ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను, కార్మిక కక్షక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని కార్మిక హక్కులను కాపాడాలని కార్మిక వర్గం పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చంద్రకళ,టి. లక్ష్మి,కె.లక్ష్మి, భారతి,ప్రవల్లిక,రాధిక,సుశీలమ్మ,విజయలక్ష్మి,శ్రీదేవి,కుల్లాయమ్మ,చంద్రకళ,లావణ్య,పుల్లమ్మ,లక్ష్మీదేవి,సునీత ,రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# MBU సంస్తలను చీజ్ చయాలి

## విద్యార్థి సంఘాల నాయకులు కిడ్నాప్ చేసి చిత్ర హింసలకు గురిచేసిన, మోహన్ బాబు ను అరెస్ట్ చేయాలి

## .వీదీఖ విద్యాసంస్థల ను సీజ్ చేయాలి




**కోవెలకుంట్ల పిబ్రవరి =4 ప్రజా జ్యోతి :** రాయలసీమ విద్యార్థి సంఘాల జేఏసీ. నాయకులు బుదవారండిమాండ్లు చేశారు ఈ సందర్బంగా రాయలసీమ విద్యార్థి సంఘాల జేఏసీ నేతలు బందెల ఓబులేసు, షేక్ రియాజ్, ఇండ్ల జయరాజు లు మాట్లాడుతూ, తిరుచనూర్ లోని మోహన్ బాబు విద్యా సంస్థల లో విద్యా దోపిడీ మరియు అక్రమ ఫీజుల వసూళ్లకు కు నిరసనగా ాఖీఱ నాయకులు అక్బర్, వినోద్ లు,తిరుపతి కలెక్టర్ గారి కార్యాలయం దగ్గర ధర్నా, నిర్వహించడనికి వెళు_న్న వారినీ అడ్డగించి వారిని బలవంతంగా మోహన్ బాబు పర్సనల్ బౌన్సర్ లు తమ కార్ లోకి ఎక్కించుకొని కొట్టుంటూ తీసుకెళ్లడం చాలా దుర్మార్గం అని వారు అన్నారు.మోహన్ బాబు కాలేజీ లో గుండాలను కూడా పెట్టి పోషించడం వారికీ అలవాటైందని వారు అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా విద్యార్థుల కోసం నిరంతరం పాటుపడే విద్యార్థి సంఘాల నాయకులు పైన రౌడీజం చూపించి దౌర్జ్యన్యాలకు పాల్పడితే చూస్తూ సహించేది లేదని వారు హెచ్చరించారు.విద్యా బుద్దులు నేర్పాల్సిన కాలేజీ లో రౌడీలను పెంచి పోషించటం ఏంటని వారు అన్నారు. ాఖీ× నాయకులు ను అక్రమంగా కొట్టి చిత్ర హింసలకు గురించేపించిన, మోహన్ బాబు పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి, కాలేజీ లో జరుగుతున్న అక్రమాలను అరాచకాలను, ఫీజుల దోపిడీ నీ అడ్డుకోవాలని వారు అధికారుల్ని డిమాండ్ చేశారు.

# అప్పలరాజు పై పెట్టిన పీడీ యాక్ట్ ను ఎత్తివేసి,వెంటనే విడుదల చేయాలి

## :- సిపిఎం పార్టీ.డిమాండ్

**డోన్ ప్రజా జ్యోతి :** రైతు నాయకులు, సిపిఎం పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం.అప్పలరాజుపై అక్రమంగా బనాయించిన పిడి యాక్ట్ కేసును వెంటనే ఉపసంహరించాలని, ఆయనను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ భూములను అప్పనంగా కార్పొరేట్ వ్యాపారులకు కట్టబెడుతున్న కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు రాబోవు రోజుల్లో తగిన గుణపాఠం తప్పదని సిపిఎం పార్టీ పట్టణ,మండల కార్యదర్శులు కార్యదర్శి నక్కి శ్రీకాంత్, రామాంజనేయులు, సీఐటీయు నాయకులు చిన్న రహిమాన్,నాగమద్దయ్య, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి హెచ్చరించారు.బుధవారంనాడు సిపిఎం పార్టీ కార్యాలయంలో "మాభూమి-మా హక్కు" రైతుల పక్షాన ప్రభుత్వ భూములు పరిరక్షణకై పోరాడుతున్న సిపిఎం పార్టీ అనకాపల్లి జిల్లా నాయకులు రైతు సంఘం నేత అప్పలరాజు పై అక్రమంగా బనాయించిన పీడీ యాక్ట్ కేసును రద్దుచేసి తక్షణమే విడుదల చేయాలని గోడపత్రికలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిం చి వారు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖపట్నం, ప్రస్తుతం అనకాపల్లి జిల్లాలో ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న అప్పలరాజుని చట్టవిరుద్ధంగా నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నము.ఫార్మా లాబీ, కార్పొరేట్లు కొమ్ముగాసి, వారిని సంతృప్తిపర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి నిరంకుశ చర్యలకు పాల్పడుతోంది.ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో 2013 మే నెలలో నమోదైన వాటి మొదలు తాజాగా రాజయ్యపేట బల్క్‌డ్రగ్ పార్క్ కేసు 10.12.2025 వరకు మొత్తం 19 కేసుల్లో ప్రభుత్వం అప్పలరాజును నిందితునిగా పేర్కొంది. కానీ ఆ 19 కేసుల్లో రెండింటిలో కోర్టులు నిర్దోషిగా తేల్చగా 12 కేసులు మూసివేయబడ్డాయి. ఒకకేసు సివిల్ వివాదంగా ఖరారు చేయగా మరో నాలుగు కేసులు దర్యాప్తులో ఉన్నాయి.




ఇందులో 151 సెక్షన్ కేసులే ఎక్కువ. కాబట్టి అప్పలరాజును నిర్బంధించాలన్న దుర్బుద్ధితో నమోదు చేసిన అక్రమ పిడి యాక్ట్ కేసు అని స్పష్టంగా అర్థమవుతోంది. ప్రజల ప్రయోజనాలు, ముఖ్యంగా భూములు కోల్పోతున్న పేద రైతులు, అందునా అసె_న్డ్ భూములు సాగుచేస్తున్న దళిత, గిరిజన బలహీనవర్గాల వారికోసం, అలాగే వృత్తి, ఉపాధి కోల్పోయే వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులు, ఇతర వృత్తిదార్ల ప్రయోజనాలు కాపాడడానికి అప్పలరాజు ఉద్యమాల్లో పాల్గొంటున్నారు. వాటికి నాయకత్వం వహిస్తున్నారు తప్ప స్వంత ప్రయోజనాలకోసం కాదు. ప్రజల, ప్రభుత్వ ఆస్థుల్ని కాపాడే ధ్యేయంతో ప్రజల్ని కదిలించి ఉద్యమాలు నడుపుతున్నందుకే ప్రభుత్వం ఆయనపై కక్షకట్టింది. పిడి చట్టం నోటీసులో పేర్కొన్నట్టు అప్పలరాజు భూకబ్జాదారుకాదు. కార్పొరేట్ల లాభాలకోసం సముద్రతీరాన్ని, పర్యావరణాన్ని విషతుల్యం చేస్తున్న ప్రయత్నాలను ఎండగట్టి రాజ్యాంగం, చట్ట ప్రకారం ప్రభుత్వం వ్యవహరించాలని ప్రజలను సమీకరిస్తున్నారే తప్ప ఆయన ఏ రకంగాను ఎవరిపైనా గూండా గిరి చేయలేదు. ఈ కేసులు పరిశీలిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, ఆ తరువాత టిడిపి, వైసిపి, ఇప్పుడు టిడిపి కూటమి ఇలా ఏ పార్టీ అధికారంలో ఉన్నా అప్పలరాజు స్థానిక ప్రాజెక్టు బాధితుల పక్షాన నిలబడ్డారని, పాలన చేస్తున్నవారు కార్పొరేట్ సేవలోనే తరిస్తున్నారని విదితమవుతుంది. గంజాయి, ఎర్రచందనం రేపిస్టులు, హ్యూమన్ ట్రాఫికింగ్ చేసేవారిని వదిలి నిజాయితీలో నిస్వార్థంగా ప్రజలకోసం పోరాడుతున్న అప్పలరాజుపై పిడి యాక్ట్ ప్రయోగించడం ప్రభుత్వ నైజాన్ని తెలియజేస్తున్నది.తాజాగా సుప్రీం కోర్టు తెలంగాణాలో చట్టవిరుద్ధంగా పిడియాక్టు అనేకమందిపై ప్రయోగించడాన్ని తప్పుబట్టిందని ప్రభుత్వం గుర్తించాలి. ఇటీవల కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి భూసేకరణకు అడ్డుపడేవారిపై పిడియాక్టు ప్రయోగించమని ఆర్డరు జారీ చేశారు. ఆ స్పూర్తితోనే కలెక్టర్ కనీసం ఆయనపై ఇప్పటి వరకున్న నేర చరిత్రను కూడా చదవకుండానే సంతకం పెట్టి ఆర్డర్ జారీ చేసినట్లు కనిపిస్తున్నది.ప్రజలకోసం పనిచేస్తున్న అప్పలరాజుపై చట్టవిరుద్ధంగా బనాయించిన అక్రమ పిడి యాక్ట్ కేసును ఉపసంహరించి, వెంటనే విడుదల చేయాలి. ప్రజాతంత్రవాదులు, వామపక్ష, లౌకిక పార్టీలు, సంఘాలు ప్రభుత్వ చర్యను ఖండిరచాలని, పిడి యాక్టు కేసును ఉపసంహరించేలా ఒత్తిడి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న అక్రమ కేసుల తాటాకు చప్పులకు సిపిఎం పార్టీ,రైతు సంఘాలు నాయకులు భయపడని గుర్తించి ఇప్పటికైనా అక్రమంగా బలాయించిన పీడీ యాక్ట్ ను రద్దుచేసి బేసరత్తుగా అప్పలరాజు ని విడుదల చేయకపోతే రాబోవు రోజుల్లో ఈకూటమి ప్రభుత్వా ముఖ్యమంత్రి చంద్రబాబు కు, ఎమ్మెల్యే రాష్ట్ర హోం మంత్రి కి తగిన గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో నాగేశ్వరరావు, మనోహర్, పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు జిల్లాలో వైద్యసేవలు అద్భుతం.

### డిఎం అండ్ హెచ్ ఓ కృష్ణ మూర్తి నాయక్ విశేష కృషి ఫలితం..

### మారుమూల గ్రామాల్లో సైతం అందుతున్న కార్పోరేట్ స్థాయిలో వైద్యం.



**ప్రజా జ్యోతి ఏపీ స్టేట్ బ్యూరో.:** మారుమూల గిరిజన గ్రామాలు ఎక్కువగా ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో వైద్యసేవలు అద్భుతంగా అందుతున్నాయి.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కృష్ణ మూర్తి నాయక్ విశేష కృషి ఫలితంగా మారుమూల గ్రామాల్లో సైతం కార్పోరేట్ స్థాయిలో గిరిజనులకు వైద్యం అందుతోంది.గతంలో ఇదే జిల్లాలో పలు వ్యాధులతో గిరిజనులు అల్లాడేవారు.ఏ గ్రామాల్లో చూసినా జ్వరాలతో మంచాన బారిన పడేవారు.కానీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి గా కృష్ణ మూర్తి నాయక్ విధుల్లో చేరిన నాటినుండి జిల్లాలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది.అన్ని గ్రామాలకు స్వయంగా వెళ్ళి గిరిజనుల ఆరోగ్య పరిస్థితిని, వైద్యసేవలు అందుతున్న తీరును పరిశీలించారు.ఇంకా మెరుగైన వైద్యం అందించాల్సిన అవ సరం ఎంతైనా ఉందని భావించి ఆ దిశగా చర్యలు చేపట్టారు ఆయన.ఆసుపత్రులలో పూర్తిగా ప్రక్షాళన చేపట్టి అన్ని రకాల వ్యాధులకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందేలా చర్యలు తీసుకు న్నారు డిఎం అండ్ హెచ్ ఓ కృష్ణ మూర్తి నాయక్.అలాగే ప్రతీ గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించి మారుమూల గ్రామాల్లో సైతం గిరిజనులకు పూర్తి స్థాయిలో వైద్యం అందేలా చూస్తున్నారు ఆయన.మందులు కొరత లేకుండా చూస్తూ, వైద్యులు, సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేటట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు ఆయన. నేడు అన్ని ప్రాథమిక వైద్యాకేంద్రాలలో కార్పోరేట్ ఆసుపత్రుల స్థాయిలో వైద్యం అందుతుందంటే అదంతా. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కృష్ణ మూర్తి నాయక్ విశేష కృషి ఫలితమేనని చెప్పాలి.జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తూ, ఆసుపత్రిలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తున్న ఆయన వైద్య సిబ్బంది సమయపాలన పాటించకపోయినా, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా వెంటనే కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ వేయడంలేదు ఆయన.అందుకే వైద్యులతో పాటు, సిబ్బంది కూడా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి వైద్యసేవలు అందిస్తున్నారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణ మూర్తి నాయక్ చేపట్టిన ప్రక్షాళన తో నేడు జిల్లా వ్యాప్తంగా వ్యాధులు తగ్గుముఖం పడుతుండం, స్వగ్రామంలోనే మంచి వైద్యం అందుతుండంతో ఆయనను జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు అభినందిస్తున్నారు.

# స్వదేశీ దర్శన్‌తో స్వర్ణ బాపట్లగా రూపాంతరం -- జిల్లా కలెక్టర్



**బాపట్ల ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :**స్వదేశీ దర్శన్ పథకం ద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెందితే బాపట్ల జిల్లా స్వర్ణ బాపట్లగా రూపుదిద్దుకుంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ నుంచి హైబ్రిడ్ విధానంలో అనుబంధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.పర్యాటక రంగ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని సంబంధిత అధికారులు, గుత్తేదారులను కలెక్టర్ ఆదేశించారు. సూర్యలంక వద్ద జరుగుతున్న స్వదేశీ దర్శన్ ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, హౌస్ బోట్ నిర్మాణం వేగవంతం చేస్తే పర్యాటకుల సంఖ్య పెరుగుతుందన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు.అభివృద్ధి పనులను పరిశీలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లాకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి నాణ్యతతో పనులు పూర్తిచేయాలని సూచించారు.ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కు నిర్మాణాన్ని పది నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆక్వా పార్కు ఏర్పాటుతో పర్యాటక ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాజెక్టు జిల్లా అభివృద్ధికి కీలకంగా మారుతుందని అన్నారు. పనుల పురోగతిపై కలెక్టర్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో మత్స్యశాఖ డీడీ గాలి దేముడు, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, సంబంధిత శాఖల అధికారులు, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల అధికారి, బాపట్ల వారి ద్వారా జారీ చేయడమైనది.

# ప్రజలకు ఉపయోగపడని బస్సు షెల్టర్

### సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు




**రామాపురం ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి :** రామాపురం నల్లగుట్ట పల్లి గ్రామపంచాయతీ పరిధిలో రూ.15 లక్షల ప్రజాధనంతో నిర్మించిన బస్టాప్ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా నిరుపయోగంగా మారిందని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు, బుధవారం సిపిఐ బృందం నిరుపయోగంగా ఉన్న బస్టాప్ వద్ద నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయాణికులకు సౌకర్యంగా ఉండాల్సిన స్థలంలో బస్ స్టాప్ ఏర్పాటు చేయకుండా పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు ఉపయోగం లేని చోట బస్ షెల్టర్ ఏర్పాటు చేయడంతో అది పూర్తిగా నిరుపయోగంగా మారింది, కానీ ప్రయాణికులు వివిధ రకాల పనుల నిమిత్తం వందలాదిమంది ఎండ, వర్షాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులు నిలబడేందుకు కనీస సౌకర్యాలు కూడా లేవు.ప్రజల అవసరాలను పక్కనపెట్టి కేవలం నిధులు ఖర్చు చేసినట్లు చూపించడమే పాలకుల లక్ష్యంగా కనిపిస్తోంది. ప్రణాళిక లేకుండా, ప్రయాణికుల అభిప్రాయాలు తీసుకోకుండా నిర్మించిన ఈ బస్టాప్ ప్రజాధన దుర్వినియోగానికి నిదర్శనంగా నిలుస్తోంది.అధికారులు తక్షణమే స్పందించి బస్టాప్‌ను ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలి. లేనిపక్షంలో దీనిపై ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మత్రి సుమిత్ర, సిపిఐ రామాపురం మండల సహాయ కార్యదర్శి కత్తి సురేంద్ర, రైతు సంఘం నాయకులు షబీర్, నియోజవర్గ కార్యవర్గ సభ్యులు కొమ్ము ఓబులేసు, మహిళా సంఘం కార్యకర్త లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్ పుట్ ఉపాధ్యాయు డు కు సోకజ్ నోటీస్ జారీ చేసిన ఎం.ఈ.ఓ బాలాజీ.

**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 4. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. :** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. పైనంపాడు పంచాయతీ. కాంగ్ పుట్ గ్రామ ఎం.పీ.పీ పాఠశాల ఉపాధ్యాయుడు మంగళవారం రోజు నిర్ణీత సమయంలో విధులకు హాజరు కాకుండా సొంత వ్యాపారాల్లో నిమగ్నమై ఉన్నారని ఆరోపిస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యార్థి సంఘం నాయకులు పాడేరు డివిజనల్ విద్యాశాఖ అధికారి రామకృష్ణకు అనంతగిరిలో కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుకు స్పందించిన అధికారి సదరు ఉపాధ్యాయుడుకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని డి.ఈ.ఓ ఆదేశించడంతో మండల ఎం.ఈ.ఓ బాలాజీ సోకజ్ నోటీస్ జారీ చేసి మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నట్లు ఎం.ఈ.ఓ తెలిపారు.

# జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల




**ఫిబ్రవరి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు పట్టణంలోని వై.వి.యస్ పురపాలక బాలికోన్నత పాఠశాల నందు జాతీయ అంధత్వ నివారణ కార్యక్ర మంలో పాల్గొని 105 మంది విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతా,కల్లూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమన్,టిబి రోడ్డు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హిమబిందు,అప్తాల్మిక్ ఆఫీసర్ రఘురామిరెడ్డి,హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు,కామనూరు హాస్పిటల్ డాక్టర్ తేజ,గర్ల్స్ హైస్కూల్ హెడ్మాస్టర్ మునెమ్మ,అధ్యాపకులు,పిల్లలు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గంలో మాజీ ఎంపి.తలారి రంగయ్య " మార్క్ పాలిటిక్స్".

### టీడీపీను వీడి వైసీపీ పార్టీలోకి చేరికలు.

### రంగయ్య ఆధ్వర్యంలో వైసీపీ కండువా కప్పుకున్న కొండాపురం గ్రామ ప్రముఖ నాయకులు.



**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 4,(ప్రజా జ్యోతి)**,డివిజన్ ఇంఛార్జి శివశంకర్. నేడు కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి గట్టి షాక్ తగిలింది.వైఎస్సార్సీపీ పార్టీ అధినేత వైఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు,మాజీ ఎంపీ,వైఎస్సార్సీపీ.నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య గారి సమర్థవంతమైన నాయకత్వానికి ఆకర్షితులై టీడీపీ ముఖ్య నేతలు తమ పార్టీకి గుడ్ బై చెబుతున్నారు.బ్రహ్మసముద్రం మండల పరిధిలోని సంతే కొండాపురం గ్రామంలో టీడీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది.గ్రామానికి చెందిన ప్రముఖ నాయకులు పూజారి రామకృష్ణ,కొర్లకుంట నర్సిరెడ్డి,పూజారి చలపతి,ఊరిముందర ఎర్రిస్వామి తమ కుటుంబాలతో సహా టీడీపీని వీడి వైసీపీలో చేరారు.తలారి రంగయ్య గారు వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.నియోజకవర్గ అభివృద్ధిపై తలారి రంగయ్య గారికి ఉన్న విజన్,ప్రజలతో ఆయనకు ఉన్న మమేకం చూసి విపక్ష పార్టీల నుండి వలసలు వెల్లువలా కొనసాగుతున్నాయి.పార్టీలో చేరిన నాయకులు వివరిస్తూ,తలారి రంగయ్య నాయకత్వంలోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని,అందుకే తాము ఫ్యాన్ గుర్తు కిందకు చేరామనీ,ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు కొర్లకుంట రాము,బీసీ సెల్ అధ్యక్షుడు మంజు,గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు జనార్ధన,ముఖ్య నాయకులు చనమల్ల, నారాయణ,రామస్వామి ,ప్రశాంత్,మారుతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం- భాస్కర్ల చంద్రశేఖర్



**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి):** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా భాస్కర్ల చంద్రశేఖర్ నేడు కర్నూల్ లో సుంకేసుల రోడ్డు ఎంఆర్సి ఫంక్షన్ హాల్ నందు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకంతో కర్నూలు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులుగా నాకు పదవి అప్పజెప్పిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కర్నూల్ లో సుంకేసుల రోడ్డు ఎంఆర్సి ఫంక్షనల్ నందు జరగబోయే ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మిగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.అలాగే ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారిగా నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆరవ తేదీన కలుగొట్ల గ్రామంలో రైతులకు రాజముద్ర తో కూడిన పాసుపుస్తకాలు పంపిణీ చేయటానికి వస్తున్నటువంటి సీఎం చంద్రబాబు పర్యటన ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన నాయకులకు,కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురవ మల్లయ్య,నాయకులు బందే నవాజ్, కలీముల్లా,ఇస్సాకు, తురేకల్ నజీర్ అహ్మద్,రాజేష్,భాస్కర్,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర కృషి విజయానికి చేరువ చేస్తుంది!

ప్రొద్దుటూరు వాసి చింతగింజల సాయి రాఘవ " కృషితో నాస్తి దుర్భిక్షం"



**ఫిబ్రవరి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** పట్టుదల, ప్రణాళికబద్ధ కృషితో, సాధ్యం కానిది లేదని నిరూపించి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించి గ్రూప్–1 కేడర్ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గా ఎంపికయ్యారు. రాష్ట్ర ఉద్యోగుల సంఘం ఆంధ్రప్రదేశ్ కార్యాలయంలో చింతగింజల సాయి రాఘవని వారి మాతృమూర్తి సి. కళావతమ్మ ని రాష్ట్ర అధ్యక్షుడు ఇంజా సోమశేఖర రెడ్డి అలాగే ఉపాధ్యక్షులు గరుడాచలం, ప్రధాన కార్యదర్శి సాయికుమార్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాయి రాఘవ మాట్లాడుతూ అనుకున్నది సాధించాలంటే ఎన్నో అపజయాలను ఓర్చుకోవాలి. అమిత సహనంతో నిరంతరం శ్రమిస్తే కచ్చితంగా జీవితం లక్ష్యం అందుకోవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం ఆర్థిక కార్యదర్శి పుల్లారెడ్డి కార్యదర్శి తోళ్ళ కిరణ్, సభ్యులు రాయుడు, సిపియస్ అదనపు కార్యదర్శి జనార్దన్ రెడ్డి,కేశవరెడ్డి,శీను, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి:



మండల టీడీపీ కన్వీనర్ కాసిం వలి

**నందవరం ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి ):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫిబ్రవరి 6వ తేదీన కర్నూలు జిల్లాలోని కలుగొట్ల గ్రామంలో పర్యటించనున్నారని, ఈ పర్యటనను కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విజయవంతం చేయాలని నందవరం మండల టీడీపీ కన్వీనర్ కాసిం వలి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రాజముద్రతో కూడి పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులను పంపిణీ చేయడానికి ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు ఎమ్మిగనూరు మండల పరిధిలో గల కలుగొట్ల గ్రామానికి రానున్నారని తెలిపారు. ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి సారథ్యంలో సీఎం పర్యటనకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. గతంలో జగన్ రైతులకు ఆస్తుల పట్టాపుస్తకాలపై తన ఫోటో వేసుకుని రాక్షస ఆనందం పొందాడని, కూటమి ప్రభుత్వం వాటిని రద్దు చేసి రాజముద్రతో పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తోందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు గారి పర్యటన విజయవంతం చేయడానికి నందవరం మండలంలోని కూటమి నాయకులు, కార్యర్తలు, నందమూరి అభిమానులు, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ సీనియర్ నాయకులు వెంకట్రామిరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, మిట్టసోమాపురం వీరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వసంత...!



**జి.కొండూరు:( ఫిబ్రవరి 04,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజక వర్గం రెడ్డిగూడెం మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన కుప్పిరెడ్డి సత్యనారా యణరెడ్డి ఇటీవల మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం రంగాపురం గ్రామంలో వారి నివాసానికి వెళ్లి సత్యనారాయణరెడ్డి గారి చిత్రపటానికి పుష్పములు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎటపాక మండల కేంద్రంలో పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలి

## అక్రమ ఇసుక రవాణాకు శాశ్వత అడ్డుకట్ట వేయాలి

## ఐటీడీఏ పీవోకు ఎటపాక వైకాపా యువజన నాయకుల వినతి

**ఎటపాక , ఫిబ్రవరి 04 ( ప్రజాజ్యోతి ):** పోలవరం జిల్లా, చింతూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఎటపాక మండల కేంద్రంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ దృష్టికి ఎటపాక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తీసుకెళ్లారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఏర్పాటు చేయాలని, ఎస్సీ కుటుంబాలకు స్మశాన వాటికకు భూమి కేటాయించాలి అని కోరారు. అలాగే మండలంలో



ఫైర్ స్టేషన్, బ్యాంకు ఏర్పాటు చేయాలంటూ వినతిపత్రం సమర్పించారు.అదేవిధంగా ఎటపాక మండలంలో పలుచోట్ల అక్రమ ర్యాంపులు ఏర్పాటు చేసి ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోందని, ముఖ్యంగా గుండాల ర్యాంపు నుంచి తెలంగాణ ప్రాంతానికి అనుమతులు లేకుండా ప్రతిరోజూ ఇసుక తరలింపులు జరుగుతున్నాయని పీవో దృష్టికి తీసుకెళ్లారు.తాత్కాలికంగా కందకాలు తవ్వడం వంటి చర్యలతో సరిపెట్టకుండా అక్రమ రవాణాదారులపై కఠినమైన, శాశ్వత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ అంశాలపై స్పందించిన ఐటీడీఏ పీవో శుభం నొక్వాల్, ఎటపాక మండల కేంద్రంలో పీహెచ్‌సీ ఏర్పాటు, స్మశాన వాటికకు భూమి కేటాయింపుపై తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే అక్రమ ఇసుక రవాణాపై ఇప్పటికే ఉన్నతాధికారులు, మండల స్థాయి అధికారులకు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు గొల్లపల్లి శివబాబు, ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి దాసరి నరేష్, మండల యువజన నాయకులు గజ్జెల శ్రీనివాస్, బత్తుల మహేష్, సంఘం బాలు, గుమ్మడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, అవుకు రిజర్వాయర్ వద్ద నీటి మట్టాలను పరిశీలించి జిల్లా అధికారులు

**కోవెలకుంట్ల (బనగానపల్లె) పిబ్రవరి =4 ప్రజా జ్యోతి** బనగానపల్లె నియోజకవర్గ అవుకు మండలంలోని రిజర్వాయువును బుదవారం జిల్లా అధికారులు నీటి మట్టాలను పరిశీలించారు అనంతరంతెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో సాగునీటి కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అయితే ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అలాంటి పరిస్థితులు లేవని స్పష్టం చేశారు.ప్రస్తుతం అవుకు రిజర్వాయర్ ద్వారా చివరి ఆయకట్టు వరకు రైతులకు పుష్కలంగా నీరు అందుతుందని, రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. "గత ప్రభుత్వంలో నీటి కోసం మేము పడిన కష్టాలు గుర్తొస్తే బాధేస్తుంది. కానీ ఈరోజు ఇంత పుష్కలంగా నీరు పారుతుంటే ఆ కష్టాలన్నీ మర్చిపోతున్నాం" అని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని నాయకులు తెలిపారు.ఇదే సందర్భంలో వారు మాట్లాడుతూ, రేపు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు జిల్లా కలెక్టర్లు (ఐజలు), వాటర్ యూజర్ అసోసియేషన్ల (ఔూలు)తో సమావేశం నిర్వహించి, వారి సమస్యలను నేరుగా వినబోతున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఎప్పుడైనా ఔూలతో సమావేశాలు పెట్టి వారి సమస్యలు విన్నారా అని వారు ప్రశ్నించారు.వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి వయస్సుకు కూడా విలువ ఇవ్వకుండా బాధ్యత లేని వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ఏం చెబితే అదే మాట్లాడే స్థాయికి వైసీపీ నాయకులు దిగజారారని అన్నారు. చంద్రబాబు నాయుడు గారు లేకపోతే రాయలసీమకు ఈ స్థాయిలో సాగునీరు వచ్చేదా? ముఖ్యంగా ముచ్చుమరిలాంటి ప్రాజెక్టులు లేకపోతే ఈరోజు పరిస్థితి ఏమై ఉండేదో ఆలోచించాలన్నారు.గత ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్ట్ గురించి కనీస అవగాహన లేని వ్యక్తులు కూడా మంత్రులుగా పనిచేశారని విమర్శించారు. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో వైసీపీ నాయకులు 80 శాతం పని పూర్తి చేశామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. మొత్తం ?3,800 కోట్ల ప్రాజెక్టులో ?882 కోట్లను కేవలం మట్టితీతకే ఖర్చు చేయడం ద్వారా వైసీపీ ప్రభుత్వ అవినీతి స్పష్టంగా కనిపిస్తుం దని ఆరోపించారు.చంద్రబాబు నాయు డు గారు ప్రజల మనిషి, రైతులకు ఎప్పటికీ అందుబాటులో ఉండే నాయకుడు. రైతు సమస్యలను ఓపికగా విని పరిష్కరించే ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు గారే అన్న విషయం వైసీపీ నాయకులు తెలుసుకోవాలని అన్నారు.



12,441 కోట్ల విలువైన సాగునీటి పనులతో రైతాంగానికి అండగా నిలిచిన టీడీపీ ప్రభుత్వం

రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో రూ.12,441 కోట్ల విలువైన సాగునీటి పనులు చేపట్టడం జరిగింది. ప్రధాన మరియు మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులు, కాలువల ఆధునీకరణ, చెరువులు--వాగుల అభివృద్ధి ద్వారా రైతులకు స్థిరమైన నీటి వనరులు అందించడమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉంది.

ప్రధానంగా:ప్రధాన, మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపాత కాలువల పునరుద్ధరణ, విస్తరణచెరువులు, ట్యాంకుల మరమ్మతులు, పునరుజ్జీవనంలిఫ్ట్ ఇరిగేషన్ పథకాల అమలుఎండాకాలంలో కూడా సాగునీరు అందేలా చర్యలుఈ కార్యక్రమాల ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి వచ్చి, రైతుల పంటల దిగుబడి గణనీయంగా పెరిగింది. వర్షాధార ప్రాంతాలు సాగునీటి భూములుగా మారి, రైతుల ఆదాయం పెరగడంలో కీలక పాత్ర పోషించాయి.గత పాలనలో సాగునీటి రంగంలో జాప్యం, నిర్లక్ష్యం, నిధుల కొరత కారణంగా అనేక ప్రాజెక్టులు నిలిచిపోయాయి. అయితే ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులను సమీక్షించి, స్పష్టమైన టైమ్‌లైన్‌తో పనులు ప్రారంభించి, నిధుల విడుదల వేగవంతం చేసింది.

ఇది కేవలం పాలన మార్పు కాదు --- పనితీరులో వచ్చిన స్పష్టమైన మార్పు అని నాయకులు స్పష్టం చేశారు.రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమే అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మూడు మండలాలకు అందుబాటులో ముత్తుకూరు సబ్ డివిజన్ .

రు 1.71 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,

విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల భవనాలు నిర్మాణం.

త్వరలోనే ఐదు 33కేవీ కొత్త సబ్ స్టేషన్లు.

రూ.103 కోట్లకు పైగా నిదులతో త్రీఫేజ్ లైన్ల ఏర్పాటు పనులు

విద్యుత్ సరఫరాలో అవాంతరాలు, లోఓల్టేజీ సమస్యల పరిష్కారానికి శాశ్వత చర్యలు.

శంకుస్థాపన కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.



**ముత్తుకూరు, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)** సర్వేపల్లి నియోజకవర్గం లోని మూడు మండలాలు ముత్తుకూరు తో పాటు వెంకటాచలం, తోటపల్లి గూడూరు మండలాల ప్రాంతవాసులకు రాష్ట్ర ప్రభుత్వం బ్రహ్మదేవి కేంద్రంగా నిర్మాణం చేయనున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయాలు అందుబాటులో ఉంటాయని ఈ భవనాలకు ఒక కోటి 71 లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నట్లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారు. బుధవారం మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ అధ్యక్షతన శంకుస్థాపన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఆయా మండలాల ట్రాన్స్ ఫార్మర్ల వర్క్ షాపు అందుబాటులో ఉంటుందని తెలిపారు. రైతులు, సామాన్య ప్రజలకు ఇది ఎంతో ప్రయోజనం కలిగిస్తుందన్నారు. కృష్ణపట్నం, పూడిపర్తిలోనూ రూ.8 కోట్లతో 33 కేవీ సబ్ స్టేషన్లు నిర్మాణం చేస్తామని తెలిపారు. రెండో దశలో కాకుటూరు, పేడూరు, కోడూరుల్లోనూ సబ్ స్టేషన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు శాసనసభ్యులు పేర్కొన్నారు. ఆర్ డి ఎస్ ఎస్ ద్వారా లో భాగంగా రూ.103 కోట్లతో నియోజకవర్గవ్యాప్తంగా త్రీఫేజ్ లైన్ల పనులు జరగబోతున్నాయని ఇప్పటికే ఆరు ఫీడర్ల పరిధిలోని 11 గ్రామాల్లో రూ.10 కోట్ల విలువైన పనులు పూర్తి చేసినట్లు శాసనసభ్యులు తెలిపారు. కూటమి ప్రభుత్వ 18 నెలల పాలనలో రూ.2.05 కోట్లు వెచ్చించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు లైన్లు మార్చినట్లు ఎమ్మెల్యే చెప్పారు.నియోజకవర్గంలో ఆక్వా, హ్యాండ్ లూమ్స్, ఎస్సీ, ఎస్టీల విద్యుత్ బిల్లులకు సంబంధించి నెలకు రూ.3.71 కోట్ల సబ్సిడీ కల్పిస్తున్నామని శాసనసభ్యులు రైతాంగానికి తెలిపారు. కూటమి ప్రభుత్వంలో పొదలకూరులో ఈఆర్వో ఆఫీసు ఏర్పాటు చేశామన్నారు. కంపెనీ ఆధ్వర్యంలో రూ.20 కోట్లతో ఆస్పత్రి నిర్మాణానికి భూమి పూజ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. హాస్పిటల్ నిర్మాణ తో పాటు నర్సింగ్ స్కూల్ కూడా ఏర్పాటు అవుతుందని శాసనసభ్యులు అన్నారు. మార్చి 29వ తేదీ లోపు పర్వేపల్లి నియోజకవర్గవ్యాప్తంగా 3132 సైకిళ్లను విద్యార్థినులకు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి ఎమ్మెల్యే అమిలినేని.

మాకొడికి గ్రామానికి త్రాగునీటి సమస్యను

తీర్చిన ఎమ్మెల్యే. కొనియాడిన గ్రామస్థులు.

మొన్న మాటిచ్చారు...నేడు అమలు పరిచారు.





**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 4,(ప్రజా జ్యోతి)**,డివిజన్ ఇంఛార్జి శివశంకర్.నియోజకవర్గంలో రాజకీయ నాయకులు ఎన్నికలప్పుడు మాటలు ఇవ్వడం సహజం,కానీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలోనే అసలైన నాయకత్వం కనిపిస్తుంది.ఆ బాటలోనే నడుస్తూ కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు తన మాటపై ఉన్న నిబద్ధతను నేడు చాటుకున్నారు.మొన్న మాటిచ్చారు,నేడు మడమ తిప్పలేదు.గత కొద్ది రోజులుగా మాకొడికి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యను ఇటీవల గ్రామ పర్యటనలో ప్రజలు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి దృష్టికి తీసుకువచ్చారు.పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే సురేంద్ర తక్షణమే నీటి సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు.సొంత ఖర్చులతో సేవా భావంతో ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేయడం జరిగింది.సాధారణంగా ప్రభుత్వ నిధులు మంజూరు కావడానికి సమయం పడుతుంది.కానీ,ప్రజల దాహం తీర్చడం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో,ఎమ్మెల్యే ఏమాత్రం ఆలోచించకుండా తన సొంత నిధులతో ట్యాంకర్లను ఏర్పాటు చేశారు .మంగళవారం నుంచి గ్రామంలోని ప్రతి ఇంటికి నేరుగా ట్యాంకర్ల ద్వారా స్వచ్ఛమైన తాగు నీటిని అందించే ప్రక్రియను ప్రారంభించారు.ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించే ఇలాంటి నాయకుడు ఉండటం తమ అదృష్టమని గ్రామ పెద్దలు కొనియాడారు.దీని పట్ల గ్రామస్తుల ఆనందం వెలలేనిధి.ఎండలు ముదురుతున్న తరుణంలో,పిలవగానే పలికి తమ కష్టాన్ని తీర్చిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారికి మాకొడికి గ్రామస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముఖ్యమంత్రి వర్యుల పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయండి







## సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్

**కర్నూలు, ఫిబ్రవరి 04:–** ఫిబ్రవరి 6వ తేదీన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటిస్తున్న నేపథ్యంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముఖ్యమంత్రి వర్యుల పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో ఫిబ్రవరి 6 వ తేది నిర్వహించనున్న పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వర్యులు పాల్గొననున్న నేపథ్యంలో హెలిప్యాడ్, ప్రజావేదిక తదితర ఏర్పాట్లను సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు కృష్ణమ్మ పరిశీలించారు.ఈ సందర్భంగా సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ప్రజా వేదిక ఏర్పాట్లను పరిశీలిస్తూ ఎంట్రన్స్ లో స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజా వేదిక ప్రాంగణంలో ఎక్కువ మంది రైతులు వచ్చే అవకాశం ఉన్నందున బ్యారికేడింగ్, పార్కింగ్ ఏర్పాట్లు పై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. హెలిప్యాడ్, పార్టీ కార్యకర్తల సమావేశపు ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం హెలిప్యాడ్,రోడ్డు మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ ఈ నెల 6 వ తేదీన ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. వివిధ శాఖల అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి ఆర్డీఓ అజయ్ కుమార్, పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, డిపిఓ భాస్కర్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వరరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల నియోజకవర్గ రహదారులకు కోట్లాది రూపాయల నిధులు


-- ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**బాపట్ల ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల నియోజకవర్గంలోని తీర ప్రాంత గ్రామాల అభివృద్ధిలో భాగంగా ప్రధాన రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు.కర్లపాలెం మండలం పేరలి గ్రామం నుంచి తుమ్మలపల్లి వయా పెర్లమ్మ ఆలయం వరకు రహదారి నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. అలాగే బాపట్ల మండలం పూండ్ల రహదారి నుంచి మర్రిపూడి మాలపల్లి వరకు రూ.81 లక్షల వ్యయంతో రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు.దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మెరుగైన రహదారుల నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, మరికొన్ని రహదారులకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని చెప్పారు. త్వరలోనే వాటికీ నిధులు మంజూరవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.గుంతలు లేని రహదారుల నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, తీర ప్రాంత గ్రామాల్లో అనుసంధాన రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు స్పష్టం చేశారు.

# కూటమి ప్రభుత్వ అభివృద్ధిని గురించి విమర్శించే నైతికత వైసీపీకి లేదు

– ప్రొద్దుటూరు ఎమ్మెల్యే




**ఫిబ్రవరి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2019 – 24 మధ్య ముఖ్యమంత్రి గా వున్న జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధిని, రాయలసీమ లో సాగునీటి ప్రాజెక్టులను అటకెక్కించారని విమర్శించారు. కానీ ప్రస్తుతం దాదాపు 20 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఇంతవరకు అభివృద్ధి చేయడం లేదని, సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోవడం దారుణమని మాట్లాడటం సరికాదన్నారు. అనుమతులు లేని ప్రాజెక్టులను చేపట్టి పనులు పూర్తి చేయలేని అసమర్థుడు జగన్ అన్నారు. గత ప్రభుత్వం లో పలుమార్లు వాయిదా వేస్తూ వచ్చిన పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం త్వరలోనే పూర్తి చేయనుందని వివరించారు. అంతేకాక ప్రస్తుతం ప్రతి నీటి ప్రాజెక్టులో నేడు నీరు పుష్కలంగా వున్నాయని, పలు చోట్ల రైతులు రెండు పంటలు వేసుకుంటున్నారని స్పష్టం చేశారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపుకు నిదర్శనమన్నారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అలజడి వాతావరణం సృష్టించడమే వైసీపీ వారి ధ్యేయంగా వుందన్నారు. కడప జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి జబీవుల్లా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో ఒక వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం, పారిశ్రామికీకరణ జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వాన్ని ఏమని విమర్శించాలో తెలియని వైసీపీ నాయకులు కూటమి నాయకులను దూషిస్తూ పరిపాలన స్థంభించాలని యోచించడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, పల్లా శంకర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పొందూరు ఖాదీ అభివృద్ధికి కృషి చేస్తా





– నేత కార్మికులు సాంకేతికతను పెంపొందించుకోవాలి

– సాంకేతికతతో సన్నఖాధికి మరింత విశిష్టత

– నేత కార్మికులకు మజూరులు పెరగాలి

– ఆధునిక పరిజ్ఞానంపై కార్మికులకు శిక్షణ

– ఆధునిక పోకడలతో డిజైన్ల కోసం ప్రత్యేక శిక్షణ అవసరం

– కేవీఐసి ప్రత్యేక డిజైనర్ గౌరంగ్ తో కార్మికుల వడుకు ప్రక్రియ ,ప్రత్యేక శిక్షణ కోసం స్థల పరిశీలన

– కార్మికుల , ఖాదీ రంగ సమస్యలను అడిగి తెలుసుకున్న రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ , ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పొందూరు సన్నాఖాదీ మరింత విశిష్ఠతను పొందాలంటే ప్రస్తుత సాంప్రదాయ నేతకు సాంకేతికతను జోడించాలని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో కార్మికులకు ప్రత్యేక శిక్షణ కోసం నిర్మాణానికి బుధవారం నాడు స్థల పరిశీలన చేశారు. పొందూరు ఖాదీ మార్కెట్ విస్తృతం కావాలంటే కాలానుగుణంగా మార్పులు చేసుకుంటే సన్నఖాది మరింత మార్కెట్ విస్తరణ సాధిస్తుందని తెలిపారు. పొందూరు ఖాదీకి ఎంత గుర్తింపు వచ్చిన కార్మికులకు కోరుకున్న మజూరు వస్తేనే పొందూరు ఖాదీకి మనుగడ ఉంటుందన్నారు. ఆధునిక పోకడలతో డిజైన్ల కోసం నేత కార్మికులకు డిజైన్ల కోసం ప్రత్యేక శిక్షణ అవసరమన్నారు. వడుకు మహిళా కార్మికులకు మంచి మజూరు వస్తే వారికి ఆర్థిక తోడ్పాటు అందినట్లు అవుతుందన్నారు. పొందూరు ,ఖాదీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. కేవీఐసి ప్రత్యేక డిజైనర్ గౌరంగ్ తో కలిసి రవికుమార్ పొందూరు లో కార్మికుల ఇళ్లను పరిశీలించారు. ఖాదీ అభివృద్ధికి ముఖ్యమంత్రి చొరవతో కేంద్ర ప్రభుత్వం భౌగోళిక గుర్తింపు ఇచ్చిందన్నారు. కార్మికుల సమస్యలను , ఖాదీ రంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను కార్మికులను ,ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం అధ్యక్ష , కార్యదర్శులు గుంటుకు కామేశ్వర ప్రసాద్ , దండా వెంకట రమణ లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల,డి.ఈ పి సుగుణాకర రావు ,ప్రజాప్రతితినిలు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మీ శ్రీనివాస్ రావు ,పి. ఎ .సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ , ఏ.ఎం.సి మాజీ చైర్మెన్ అన్నెపు రాము, మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, దండా మురళీ , దండా రవి , పూ0ద్రు రామకృష్ణ , కోరుకొండ విజయకుమార్ , కాలేపు శ్రీనివాస రావు ,మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు ,కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులు భారీ విరాళాలు.

ఆలయ కమిటీ చైర్మన్ దేవినేని అవినాష్ వారి కుటుంబ సభ్యులు 3 లక్షలు విరాళం.

దేవాలయం చైర్మన్ దేవినేని అవినాష్ వారి మిత్రులు,తమ వంతుగా రూ.2లక్షలు విరాళం.

బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు వారి ప్రవచనాల కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరు కాబోతున్న భక్తులు.




**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 4,(ప్రజా జ్యోతి),**డివిజన్ ఇంఛార్జి శివశంకర్.కళ్యాణదుర్గం పట్టణంలో అధ్యాత్మిక శోభతో విరాజిల్లుతున్న శ్రీ పట్టాభి రామస్వామి వారి బ్రహ్మోత్సవాలు భక్తుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా సాగుతున్నాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు గారి ప్రవచనాల కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక అమృతాన్ని పంచుతోంది.?ఈ పవిత్రమైన కార్యక్రమ నిర్వహణ కోసం దాతలు తమ ఉదారతను చాటుకున్నారు.ఆలయ అభివృద్ధికి,ధార్మిక కార్యక్రమాల వ్యాప్తికి నిరంతరం కృషి చేసే దేవాలయ అధ్యక్షులు శ్రీ దేవినేని అవినాష్ గారి కుటుంబ సభ్యులు తమ భక్తిని చాటుకుంటూ భారీ విరాళం అందజేశారుసుమారు 3,00,000/– (మూడు లక్షల రూపాయలు) విరాళంగా సమర్పించారు.శ్రీమతి పద్మావతి శ్రీ మోహన్ గారు,నవీన్ గారు,ధర్మ తేజ గారు మరియు అవినాష్ గారు స్వయంగా ఈ మొత్తాన్ని అందజేసి స్వామివారి సేవలో తరించారు.?అదేవిధంగా,ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో తాము సైతం భాగస్వాములమవుతూ,దేవాలయం చైర్మన్ అవినాష్ వారి మిత్రులు తమ వంతు సాయంగా 2,00,000/– (రెండు లక్షల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించారు.?దాతలందరికీ శ్రీ పట్టాభి రామస్వామి వారి సంపూర్ణ ఆశీస్సులు లభించాలని,ఆ దయామయుడు వారికి ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని ఆలయ కమిటీ వారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.జరగబోయే గరికపాటి వారి ప్రవచనాలు బ్రహ్మోత్సవాల సందర్భంగా,మొత్తం విరాళం: ?5,00,000 లక్షల రరూపాయలు లోక కళ్యాణం కోసం జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు దాతల సహకారం అభినందనీయమని స్థానికులు అభినందిస్తున్నారు.

# సమస్యలు చెప్పేందుకు ఎవరైనా నేరుగా వచ్చేటప్పుడు ఫోన్ కాల్ చేసి రాగలరు అందుబాటులో ఉంటా.

పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు, నాయకులు ఎమ్మెల్యే లేని సమయంలో వచ్చి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశం.




**ఫిబ్రవరి 4.. (ప్రజాజ్యోతి /జీలుగుమిల్లి ) :** ఏలూరు జిల్లా? పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ను కలవడానికి వచ్చే కూటమి నాయకులకు, కార్యకర్తలకు మరియు నియోజకవర్గ ప్రజలకు వినమ్రపూర్వక విజ్ఞప్తి.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యే ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. అయితే, వారు నియోజకవర్గ అభివృద్ధి పనుల పర్యవేక్షణలో లేదా ప్రభుత్వ అధికారిక సమావేశాల్లో పాల్గొంటున్న సమయంలో కార్యాలయంలో అందుబాటులో ఉండకపోవచ్చు.దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు, నాయకులు ఎమ్మెల్యే లేని సమయంలో వచ్చి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశం.

ముందస్తు సమాచారం:– కార్యాలయానికి బయలుదేరే ముందు ఎమ్మెల్యే అందుబాటులో ఉన్నారో లేదో ఫోన్ ద్వారా నిర్ధారించుకోగలరు. దీనివల్ల మీ విలువైన సమయం వృథా కాకుండా ఉంటుంది మరియు మీరు ఇబ్బంది పడకుండా నేరుగా కలవడానికి వీలవుతుంది.

ఫోన్ ద్వారా సంప్రదించండి: ఎమ్మెల్యే లభ్యత గురించి తెలుసుకోవడానికి క్రింది నంబరుకు కాల్ చేయండి. సమాచారం కోసం:– 9110362916ప్రజల సౌకర్యార్థం తీసుకున్న ఈ నిర్ణయానికి అందరూ సహకరించవలసిందిగా కోరుచున్నాము.

# తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి)కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన యువకులు...!!



**జి.కొండూరు:( ఫిబ్రవరి 04,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**మండల కేంద్రమైన జి.కొండూరులో చెన్నకేశవ స్వామి దేవాలయం గుడి సెంటర్ నందు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి) పుట్టినరోజు సందర్భంగా బుధవారం ధూంధాంగా యువకులు పుట్టినరోజు వేడుకలు జరిపారు. పజ్జూరు వెంకటేశ్వరరావు( బుల్లి) గతంలో వార్డు మెంబర్ గా ప్రజలకు అనేక సేవలు అందించారు.అలాగే టీడీపీ గ్రామా పార్టీ అధ్యక్షులుగా గతంలో బాధ్యత నిర్వహించారు. అలాగే అధికారంలో ఉన్న లేకపోయినా ప్రతినిత్యం ప్రజా సమస్యలపై లేవనెత్తుతూ ఆ సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు కార్యక్రమాలను మండల కేంద్రంలో విజయవంతంగా చేసి సేవకుడిగా ప్రజల గుండెల్లో వెంకటేశ్వరరావు (బుల్లి)ని లిచారు అనడంలో అతియో శక్తి కాదు. మైలవరం నియోజకవర్గంలోనే ఉన్నటువంటి పెద్ద పంచాయతీల్లో జి.కొండూరు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సభ్యత్వ నమోదు చేయించి కార్యకర్తలకు అండగా నిలిచారు. అలాగే మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ విజయమే లక్ష్యంగా వారి సతీమణి తో కలిసి జి. కొండూరు గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి జి.కొండూరులో అన్ని బూతుల్లో మెజార్టీ వచ్చే విధంగా తన వంతు కృషిచేసిన నాయకుడు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి )అని చెప్పవచ్చు. అలాగే ఇటు గ్రామంలో అటు మండలంలో అందర్నీ కలుపుకొని పోతూ అందరివాడిగా పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్ల నిలిచాడని చెప్పవచ్చు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ యువకులు అత్యధికమంది పజ్జూరు వెంకటేశ్వరరావు కి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అమ్మవారిశాలలో గీత జ్ఞాన యజ్ఞం ప్రవచనాలు

**ఫిబ్రవరి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక మెయిన్ బజార్ లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవస్థానం (అమ్మవారిశాల)లో ఫిబ్రవరి 7,8 తేదీలలో గీతాజ్ఞాన యజ్ఞం ప్రవచనాలు జరుగుతాయని ఆర్యవైశ్య సభ వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శనివారం, ఆదివారం సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు కేంద్ర సంగీత నాటక అకాడమి అవార్డు గ్రహీత మరియు భగవద్గీత ఫౌండేషన్ చైర్మెన్ అయిన బ్రహ్మశ్రీ డాక్టర్ యల్. వి. గంగాధర శాస్త్రి ఆధ్వర్యంలో గీత జ్ఞాన యజ్ఞం నిత్య జీవితంలో భగవద్గీత, ఘంటశాల భక్తి గీతాలు, అన్నమాచార్య కీర్తనలు, విశ్వరూప దర్శన యోగంపై విశేష ప్రవచనాలు జరుగుతాయని వివరించారు.

## హాస్టల్లను పరిశీలించిన రాష్ట్ర ఫుడ్ కమిషనర్ విజయ ప్రతాప్ రెడ్డి




**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి ఫిబ్రవరి4 :** బ్రహ్మంగారి మఠం మండలం లోని హాస్టల్స్ ను ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషనర్ చిత్త ప్రతాపరెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. బ్రహ్మంగారిమఠం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, ఇంటిగ్రేటెడ్ హాస్టల్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకుల పాఠశాల ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల నోరు కొడితే సహించేది లేదంటూ ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతుందన్నారు. మెనూ తప్పనిసరిగా పాటించాలని భోజనం లో నాణ్యత పాటించాలని అలాగే పిల్లలతో మాట్లాడుతూ పరిశుభ్రంగా ఉండాలని క్రమశిక్షణగా మెలగాలని, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## సింహాచలం దేవస్థానం ఈ. ఓ గా ఆమదాలవలస వాసి

– జల్లేపల్లి వెంకట రావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన చీఫ్ సెక్రటరీ

– అభినందనలు తెలిపిన పట్టిశాలి సంఘ ప్రతినిధులు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** సింహాచలం దేవస్థానం ఈ. ఓ గా ఆమదాలవలస వాసి జల్లేపల్లి వెంకట రావును నియమిస్తూ చీఫ్ సెక్రటరీ విజయానంద ఉత్తర్వులు జారీ చేశారు. వెంకట్రావు ప్రస్తుతం కాకినాడ డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన గతంలో రాజాం ,టెక్కలి ఎమ్మార్వో గా , సీతం పేట ఐ.టి.డి.ఎస్ పి.ఓ గా ,విజయనగరం జాయింట్ కలెక్టర్ 3 గా వివిధ భాద్యతలు నిర్వహించారు. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు సింహాచలం ఈ. ఓ గా బాధ్యతలు చేపట్టారు. దీంతో ఈయన నియామకం పట్ల మాజీ సర్పంచ్ కోరుకొండ జయలక్ష్మీ , మాజీ ఎంపీటీసీ కోరుకొండ వెంకట సాయి కుమార్ , డాక్టర్ డి.వి.ఎస్ ప్రకాష్ రావు , పట్టుశాలి సంక్షేమ సంఘం ప్రతినిధులు , పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## హెల్మెట్ ధారణతోనే ప్రమాద రహిత సమాజం -- సీఐ రాంబాబు



**బాపట్ల ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అప్పుడే ప్రమాద రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని బాపట్ల పట్టణ సీఐ ఆర్. రాంబాబు తెలిపారు. చల్లా వెంకటేష్ తన లక్ష్మీ కారుణ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్డు భద్రత అవగాహన ప్రచార కార్యక్రమాన్ని బుధవారం సీఐ ప్రారంభించారు. ఆటో ద్వారా అనౌన్స్మెంట్, ఫ్లెక్సీలతో ప్రత్యేక ప్రచారం చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడం వల్లే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. వాహనదారులు రవాణా శాఖ నిబంధనలు పాటించి హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు.వెంకటేష్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల బాధితులకు ఎన్నోసార్లు సహాయం చేశానని, ఇటీవల జరిగిన ప్రమాద ఘటనలు తనను కలచివేశాయని చెప్పారు. ప్రజల్లో అవగాహన పెరిగితే ప్రమాదాలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రచార వాహనం పట్టణంలోని 34 వార్డుల్లో పది రోజుల పాటు తిరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో ప్రజా పలుకు జిల్లా స్టాపర్ బుర్ర ఆంజనేయులు, పాస్టర్లు గుమ్మడి బాలయ్య, మల్లెల సుధాకర్, సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరి బడి ఉంటేనే పేదలకు విద్య

– ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పిద్దాం.

– గోడ పత్రిక ఆవిష్కరణలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా

**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) :** ఊరి బడిని కాపాడుకుంటేనే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్య అందుతుందని, లేకపోతే పేదలకు విద్య దూరమయ్యే ప్రమాదం ఉందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి. బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కడపలోని యుటిఎఫ్ భవన్లో "ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం-ఊరి బడిని కాపాడుకుందాం" అనే నినాదంతో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోన్ముఖాభివృద్ధికి పాటుపడుతూ, విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ప్రభుత్వ బడులేనన్నారు. ప్రభుత్వ బడులు కేవలం విద్యనే కాకుండా సంస్కారాన్ని, జ్ఞానాన్ని, నైతిక విలువలను అందిస్తాయన్నారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో రాణించాలంటే ప్రభుత్వ బడులు అందించే విద్య, మానసిక స్థైర్యం, మానవతా విలువలు ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. ప్రభుత్వ బడుల్లో కాకుండా, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు కనీస ఒత్తిడులను సైతం ఎదుర్కోలేక జీవితంలో విఫలమవుతున్నారన్నారు. ఒత్తిడులను అధిగమించలేక కుటుంబ బాంధవ్యాలకు, మానవ సంబంధాలకు దూరంగా ఉండేందుకు ఇష్టపడుతున్నారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్యనందించే ప్రభుత్వ బడులు పాలకులకు భారంగా మారాయని, ప్రభుత్వ బడుల నిర్వహణ బాధ్యతల నుండి క్రమేపి తప్పుకునేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారని, దీంతోపాటు కార్పొరేట్ మాయాజాలంలో పడి కార్పొరేట్ విద్యపై విద్యార్థుల తల్లిదండ్రులు మోజు పెంచుకోవడం వల్ల కార్పొరేట్ విద్యపై ఆసక్తి చూపుతున్నారన్నారు. కార్పొరేట్ విద్యపై తల్లిదండ్రుల మోజును సొమ్ముగా మార్చుకునేందుకు పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థల యాజమాన్యాలు కళ్ళ ముందు కలల ప్రపంచాన్ని సృష్టిస్తున్నారన్నారు. ఈ మాయ ప్రపంచాన్ని గుర్తించి ప్రజలు అప్రమత్తం కాకపోతే ప్రభుత్వ విద్య పూర్తిగా దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఊరి బడిలో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన జరుగుతుందని, నిరంతర పర్యవేక్షణతో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు అన్ని రకాల పోటీ పరీక్షలలో నెగ్గిన ఉపాధ్యాయులు పోటీపడి విద్యను అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ బడులలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల విద్యాసామాగ్రిని ఉచితంగా అందజేయడంతో పాటు, నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజన సదుపాయం, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన ఐ.ఎఫ్.బి ప్యానెల్ బోర్డులు, ఎల్ఈడి టీవీల సహాయంతో విద్యాబోధన సాగుతున్నదన్నారు. ట్రిబుల్ ఐటి లాంటి ప్రతిష్టాత్మకమైన విద్యను పొందాలన్నా విద్యార్థి ప్రభుత్వ బడిలోనే చదవాలన్నారు. ఊరి బడిని కాపాడుకొనేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ బడులలోనే విద్యార్థులను చేర్పించాలన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకునేందుకు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి, యువజన సంఘాలు సైతం ఊరి బడిని కాపాడుకునేందుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటి ఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఎస్.ఎజాస్ అహ్మద్, జి.గోపీనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.మహబూబ్ బాషా, బి.ప్రకాష్ బాబు, వై.శ్రీహరి రావు, ఎస్.శివశంకర్, ఎం.బాబు, జి.సమీర్ భాష, ఎస్.శివశంకర్ రెడ్డి, ముజఫర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఈశ్వరి దేవి మఠం లో వేలంపాట ద్వారా వచ్చిన ఆదాయం

**బ్రహ్మంగారిమఠం – ప్రజా జ్యోతి ఫిబ్రవరి 4 :** బ్రహ్మంగారిమఠం మండలం కందిమల్లాయపల్లి గ్రామంలో నెలకొని ఉన్న శ్రీ ఈశ్వరీదేవిమఠం నందు కడప జిల్లా దేవాదాయ శాఖ అధికారి శ్రీ శంకర్ బాలాజీ ప్రత్యేక పర్యవేక్షణలో భక్తులు గ్రామస్తుల సమక్షంలో ఈరోజు జరిగిన వేలం పాటలో కొబ్బరి చిప్పలు సేకరణ హక్కుకుగాను రూ.2,60,000–00,పాదం క్షలు భద్రపరచుటకు హక్కుకుగాను రూ.18,000–00,మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్వహణ, రుసుము వసూలు చేసుకొను హక్కుకుగాను రూ.1,77,000–00,అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలకు గాను రూ.3500–00 పై వేలంపాటల ద్వారా మొత్తం రూ.4, 58,500–00 మఠమునకు ఆదాయం వచ్చినదని శ్రీ ఈశ్వరీదేవిమఠం కార్యనిర్వాహణాధికారి శ్రీ బివి జగన్మోహన్ రెడ్డి తెలిపారు

## జాతీయఉద్యమంలోపాల్గొన్న ఎస్ టి యు ఉద్యమకారులు

చలో ఢిల్లీ ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే కృష్ణమూర్తి పిలుపు



**కుందుర్పి : ఫిబ్రవరి 04,( ప్రజా జ్యోతి)** రిపోర్టర్, హేమంత్. జాతీయ ఉద్యమంలో పాల్గొనడానికి డిల్లీ చేరిన ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె క్రిష్ణ మూర్తి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల సమస్యల పై గురువారం ఏ ఐ ఎఫ్ ఏ టి ఓ తలపెట్టిన చలో ఢిల్లీ సందర్భంగా పార్లమెంట్ కు డిల్లీ చేరుకొన్న ఎస్ టి యు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉపాధ్యక్షులు కె క్రిష్ణమూర్తి, అనంతపురం జిల్లా ఎస్ టి యు కుందుర్పి మండల జిల్లా నాయకులు, రాధాకృష్ణ, రాజు ,సుబ్బరామప్ప, శివలింగప్ప,తిప్పే స్వామి, చెన్నరాయప్ప, జె.క్రిష్ణమూర్తి, రామాంజనేయులు, మంజునాథ. పాల్గొన్నారు ఈ సందర్భంగా వాళ్ళ డిమాండ్లను గుర్తు చేస్తూ !టేట్ నుండి ఇన్ సర్వీస్ టీచర్లకు మినహాయింపు ఇవ్వలి !పాత పెన్షన్ ల విధానం అమలు చేయాలి !జాతీయ విద్యా విధానం లోని లోపాలను సవరించాలి ! ఎస్ సి ఈ ఆర్ టి సిలబస్ కు ప్రాధా న్యతఇచ్చి మాతృభాషలో బోధన జరగాలి !ప్రభుత్వ పాఠశాలలో బోధనేతర పనులు రద్దు చేయాలి !పాఠశాలల విలీన ప్రక్రియ ఆపాలి ! కేజీబీవీ తదితర విద్యాశాఖలో పనిచేస్తున్న కాం ట్రాక్ట్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి. తదితర సమస్యల పరిష్కారం కోరుతూ ఏ ఐ జే ఏ సీ టి ఓ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5 న చలో ఢిల్లీ కార్యక్రమానికి రాష్ట్రంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బ్రహ్మంగారిమఠం లో హుండీల ద్వారా రూ.30,94,989/-ఆదాయం



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి ఫిబ్రవరి 4:** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠము నందు ఈరోజు అనగా బుధవారం మఠాధిపతులు శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి వారి ఆధ్వర్యంలో 65 రోజులకు గాను హుండీ(8)లలెక్కింపు చేయగా వచ్చిన మొత్తం రూ.30,94,989/- బంగారము 7 గ్రాములు,వెండి 221 గ్రాములు వచ్చిందని మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు.ఈ హుండీల లెక్కింపునకు కడప జిల్లా దేవదాయశాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శంకర బాలాజీ హాజరైయ్యారు.సేవా సమితి వారు చేత ఈ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు.

## శివరాత్రికి ముస్తాబవుతున్న పొలతల క్షేత్రం



**ఫిబ్రవరి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** పెండ్లిమర్రి మండలం పొలతల పుణ్యక్షేత్రంలో శివరాత్రికి ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నామన్న ఈవో కృష్ణ నాయక్ ఆలయ చైర్మన్ రాజారెడ్డి.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. పార్కింగ్ మహిళలకు మరుగుదొడ్లు అంతేకాకుండా అన్నదానం కోనేరులు శుభ్రం చేస్తున్నట్టు తెలిపారు. భక్తులకు దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా మెడికల్ క్యాంపులు క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం కన్నా ఈసారి ఎక్కువ జనం వచ్చే అవకాశం ఉందన్న ఈవో, భక్తతులందరూ శివరాత్రి రోజున ఆ మల్లికార్జున స్వామిని దర్శించుకుని ఆయన కృప పొందాలని తెలిపారు. ముఖ్యంగా సీసీ కెమెరాలు డ్రోన్ పర్యవేక్షణలో భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పోలీసు ఆర్టిసి, ఫైర్, అటవీశాఖ అధికారుల పర్యవేక్షణలో పటిష్ట భద్రత ఏర్పాట్లు సౌకర్యాలు చేస్తున్నట్టు వెల్లడించారు.

## భూసార పరీక్షా ఫలితాలు,సాయిల్ హెల్త్ కార్డ్స్ గురించి రైతులతో శిక్షణా కార్యక్రమం

సూక్ష్మపోషకాల వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించిన డి ఆర్ సి ఏడిఏ, యస్.అశోక్ రెడ్డి,

మరియు యమ్ ఏ ఓ మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి

శెట్టివారిపల్లె మరియు మంగపట్నం గ్రామాల్లో చిలేటెడ్ జింకు సల్ఫేట్ 12శాతం ప్యాకెట్లను రైతులకు అందించిన గ్రామ కూటమి నాయకులు.



**ఫిబ్రవరి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** ముద్దనూరు మండలంలోని శెట్టివారిపల్లె మరియు మంగపట్నం గ్రామాల్లో సాయిల్ హెల్త్ డెమో కు సంబంధించి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించినట్లు,ఈ కార్యక్రమంలో ఏడీఏ యస్ అశోక్ రెడ్డి పాల్గొన్నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడి ఏ యస్.అశోక్ రెడ్డి మాట్లాడుతూ భూసార పరీక్షా ఫలితాల గురించి,వాటి ఆవశ్యకత గురించి రైతులకు తెలియచేసినట్లు తెలిపారు.అలాగే భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకోవాలి అని వాటితో పాటు సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వార మట్టి నమూనాలు సేకరించి వాటిని ప్రయోగ శాలలో పరిశీలించి వాటి ఆధారంగా పోషకాల లోపము ఉన్న వాటికి 100 శాతం రాయితీ తో రైతులకు చిలేటెడ్ జింకు 12% ప్యాకెట్లను ఇస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగానే రైతులకు భూసార పరీక్షా ఫలితాల పత్రాలను అందించి వాటికి చిలేటెడ్ జింకు12శాతం ప్యాకెట్లను గ్రామ నాయకుల చేతుల మీదుగా మరియు ఎడి ఏ అశోక్ రెడ్డి చేతుల మీదుగా అందించినట్లు మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఏవో వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఒకొక్క రైతుకు 2 ప్యాకెట్ల చొప్పున శెట్టివారిపల్లె మరియు మంగపట్నం గ్రామాల్లో 40 మంది రైతులకు అందించడం జరిగింది అన్నారు. జింకు లోపం ఉన్న పంటల పైన పిచికారి చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు శిరీష, సచివాలయ సిబ్బంది మౌనిక, మరియు గ్రామ నాయకులు ఉల్లి లక్ష్మీ నారాయణ,బోడెద్దుల జగదీశ్వర రెడ్డి, మరియు తదితర రైతులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగంతో జీవితం అంధకారం

- యువత మత్తుపదార్ధాలకు దూరంగా ఉండాలి
- ఎన్టీఆర్ నగర్ వద్ద డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమం
- డ్రగ్స్ వద్దు అనే నినాదంతో ప్రజలకు ,విద్యార్థులకు పలు సలహాలు
- డ్రగ్స్ మహమ్మారిని అంతమొందించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి
- ప్రభుత్వ విప్ , విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు






**విజయవాడ, ప్రజాజ్యోతి న్యూస్:** మాదకద్రవ్యాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రభుత్వ విప్ , విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు అన్నారు. విజయవాడ ఎన్టీఆర్ నగర్ ( న్యూ రాజా రాజేశ్వరీ పేట )నందు డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు,విజయవాడ నగర పోలీస్ కమీషనర్ రాజశేఖర్ , ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎరుబోతు రమణారావు ,పోలీస్ శాఖ అధికారులు , సిబ్బంది పాల్గొని డ్రగ్స్ వద్దు అనే నినాదంతో ప్రజలకు ,విద్యార్థులకు పలు సూచనలు , సలహాలు అందజేశారు. అనంతరం సైకిల్ పై రియల్ నిర్వహించి డ్రగ్స్ మహమ్మారిని అంతమొందించ డమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోండా ఉమా మాట్లాడుతూ డ్రగ్స్ అనే మహమ్మారి యువత భవిష్యత్ ను నాశనం చేస్తుందని ,దీనిపై సమాజమంతా ఏకమై పోరాడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మాదక ద్రవాలు వినియోగం తో అనారోగ్యం బారిన పడటం జరుగుతుందని , డ్రగ్స్ వల్ల ఒక్క వ్యక్తి కాదు ఒక కుటుంబం నాశనమవుతుందన్నారు. యువత బలహీనతను ఆసరా గా తీసుకుని మత్తు మాఫియా యువత భవిష్యత్ ను నాశనం చేస్తున్నారన్నారు.మాదక ద్రవ్యాలను వినియోగించిన , విక్రయించిన చట్టరీత్యా నేరమని , కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , కార్యకర్తలు , మహిళలు , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ లో ఎంపికైనా..కానరాని పురోగతి

నామ్కే వాస్తే అన్న చందంగా కార్యక్రమాలు
అధికారుల ధోరణితో మంజూరు కానీ నిధులు




**హోళగుంద, ఫిబ్రవరి 04, ప్రజా జ్యోతి న్యూస్ –** వెనుకబడిన మండలాలలో ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడం, ప్రాంతీయ అసమానతలను తగ్గించడమే లక్ష్యంగా నీతి ఆయోగ్ ప్రకటించిన ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం (అస్పిరేషనల్ బ్లాక్ ప్రాజెక్ట్)లో కర్నూలు జిల్లా నుండి చిప్పగిరి,మద్దికెర,హోళగుంద మండలాలు ఎంపికయ్యాయి .దీంతో అభివృద్ధిలో అత్యంత వెనుకబడిన హోళగుంద మండలం అభివృద్ధి దిశగా అడుగులేస్తుందని, మౌలిక సదుపాయాల కల్పనలో లోటు ఉండదని మండల ప్రజలు ఆశించారు.అయితే సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ఆశలు అందని ద్రాక్ష గానే మిగిలిపోయాయి. ఇందులో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో సంబంధిత శాఖల మండలాధికారులు సంపూర్ణత అభియాన్ 2.ా కార్యక్రమాన్ని నిర్వహించారు.అయితే కార్యక్రమం నిర్వహణ గురించి కనీసం పాత్రికేయులకు కూడా సమాచారం అందించకుండా తూతూ మంత్రంగా కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారాలు అందించకుండా నామ్కే వాస్తే అన్నట్లు వ్యవహరిస్తుండడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల నీతి ఆయోగ్ ప్రకటించిన ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం (ఏబీపీ) ర్యాంకింగ్స్‌లో కర్నూలు జిల్లాలోని చిప్పగిరి మరియు మద్దికెర మండలాలు అగ్రస్థానాలను సాధించాయి.ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రాజెక్టులో అద్భుతమైన పనితీరు కనబరిచినందుకు చిప్పగిరి మండలానికి రూ. 1.5 కోట్లు , మద్దికెర మండలానికి రూ. 1 కోటి గ్రాంట్లను నీతి ఆయోగ్ ప్రకటించింది.అయితే అధికారుల నిర్లక్ష్యం వల్ల హోళగుంద మండలానికి నిరాశే మిగిలింది.నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ (ఊఢీ) జనవరి 7, 2023న ప్రధానమంత్రి చేత ప్రారంభించబడింది. ఇది దేశంలోని 27 రాష్ట్రాలు మరియు 4 కేంద్రపాలిత ప్రాంతాలలో 500 వెనుకబడిన బ్లాక్‌ల సామాజిక-ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆకాంక్షాత్మక జిల్లాల తరహాలో, ఇది ఆరోగ్యం, విద్య, వ్యవసాయం మరియు మౌలిక సదుపాయాల వంటి కీలక రంగాలలో మెరుగుదలపై దృష్టి సారిస్తుంది.ఆరోగ్యం మరియు పోషణ 30%, విద్య 30%, వ్యవసాయం, ప్రాథమిక మౌలిక సదుపాయాలు మరియు సామాజిక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తుంది.ఇందులో భాగంగా బుధవారం అభివృద్ధిని ఒక ప్రజా ఉద్యమంగా మార్చడం లక్ష్యంగా పనిచేస్తున్న ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్లు మండలంలో కల్పించాల్సిన మౌలిక వసతుల కల్పన అభివృద్ధి కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సంబంధిత యాప్ ద్వారా పై అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది.అయితే సంబంధిత నీతి అయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ మండల కోఆర్డినేటర్ నిర్లక్ష్యం వల్ల మండలానికి మొండి చెయ్యే మిగిలింది అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను నివేదిక రూపొందించి సవివరంగా పై అధికారులకు తెలియపరచి మండల అభివృద్ధికి పాటుపడాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు మెరుగైన వసతులు అందాలి.

పాఠశాల అభివృద్ధికి తమ నెల జీతాన్ని విరాళంగా అందించిన ఆదర్శ దంపతులు.
ఎమ్మెల్యే పిలుపుతో ముందుకు సాగుతున్న ఉపాధ్యాయుడు తిప్పేస్వామి,డి.రామంజీనమ్మ.



**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 4,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** శెట్టూరు మండలం మాకొడికి గ్రామం పుట్టిన ఊరి రుణం తీర్చుకోవాలన్నా,చదువుకున్న బడి బాగుం డాలన్నా ధైర్య ం ఉండాలి,అంతకంటే మిన్నగా విశాలమైన హృదయం ఉండాలి.మాకొడికి గ్రామానికి చెందిన ఉపాధ్యాయ దంపతులు ఆది ఆంధ్ర తిప్పేస్వామి,డి.రామాంజినమ్మ సరిగ్గా అదే చేసి చూపి ంచారు.తమ గ్రామ పాఠశాల అభివృద్ధి కోసం తమ ఒక నెల జీతం మొత్తాన్ని ?59,930/- లను విరాళంగా ప్రకటించి అందరినీ అబ్బురపరిచారు.ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి పిలుపుతో ముందడుగు వేస్తూ,?స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు పాఠశాలల అభివృద్ధి కోసం ఇచ్చిన పిలుపుకు స్పందించిన ఈ దంపతులు,తక్షణమే తమ వంతు సాయాన్ని అందించడానికి ముందుకు వచ్చారు.తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తిప్పేస్వామి గారు,అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్న రామాంజినమ్మ నిత్యం పిల్లల భవిష్యత్తు కోసం శ్రమిస్తూనే,ఇప్పుడు పాఠశాల రూపురేఖలు మార్చడానికి ఆర్థికంగా చేయూతనివ్వడం ఒక శుభపరిణామమని గ్రామస్థులు కొనియాడుతున్నారు.బహుముఖ ప్రజ్ఞాశాలి సేవా తత్పరుడు.?ఆది ఆంధ్ర తిప్పేస్వామి కేవలం ఉపాధ్యాయుడిగానే కాకుండా,ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ కళాకారుల సంఘ అధ్యక్షులుగా కూడా సేవలు అందిస్తున్నారు.కళల పట్ల మమకారం, సామాజిక సేవా దృక్పథం ఉన్న ఆయన,తన భార్యతో కలిసి తీసుకున్న ఈ నిర్ణయం ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు,గ్రామస్తులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.మేము చదువుకున్న,మేము పనిచేస్తున్న ఈ గ్రామం అభివృద్ధి చెందాలి.మా విద్యార్థులకు మెరుగైన వసతులు అందాలి అన్నదే మా ఆకాంక్ష.ఆది ఆంధ్ర తిప్పేస్వామి దంపతులు పట్ల అందరూ ప్రశంసలు కురిపిస్తూ, పాఠశాల పట్ల వారు చూపిన ఈ మమకారాన్ని చూసి గ్రామ ప్రజలు,ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యా కమిటీ సభ్యులు దంపతులను ఘనంగా అభినందించారు.విద్యావంతులు ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ సంస్థలకు దీటుగా తయారవుతాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

## గడ్డి మందు తాగి వృద్ధుడు మృతి

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం తానేం గ్రామానికి చెందిన బాకీ పాపినాయుడు బుధవారం మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే బాణెం గ్రామానికి చెందిన పాపినాయుడు సోమవారం నాడు రాత్రి సమయంలో మద్యం మత్తులో గడ్డి మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను చికిత్స నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందూరు బుధవారం నాడు మృతి చెందారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు స్తానిక ఎస్.ఐ సత్యన్నారాయణ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## త్వరలోనే కాకినాడ లో అందుబాటులోకి జేఎన్టీయూకే సింథటిక్ ట్రాక్.

జెఎన్టియుకె ప్రాంగణంలో ఉన్న 400 మీటర్స్ సింథటిక్ అథ్లెట్ ట్రాక్ ను పరిశీలించిన... శాప్ చైర్మన్ రవి నాయుడు
జేఎన్టీయూకేను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా ఈవెంట్లకు వేదికగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.




**ఫిబ్రవరి.. 4( ప్రజాజ్యోతి /పోలవరం ప్రతినిధి) :** జేఎన్టీయూకే ప్రాంగణంలో నిర్మిస్తున్న 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ పనులను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ రవి నాయుడు బుధవారం పరిశీలించారు. ఎమ్మెల్యే వనముడి కొండబాబుతో కలిసి యూనివర్సిటీ ఉపకులపతిని కలిసిన ఆయన, పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. వేగవంతంగా పనులు: సింథటిక్ ట్రాక్ నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, త్వరలోనే క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ? జేఎన్టీయూకేను కేవలం విద్యకే పరిమితం చేయకుండా, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రీడా వేదికగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. క్రీడా హబ్‌గా కాకినాడ: భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలకు జేఎన్టీయూకే కేంద్ర బిందువు కానుందని రవి నాయుడు ధీమా వ్యక్తం చేశారు."క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత. నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా ఈ ట్రాక్ నిర్మాణాన్ని పూర్తి చేయాలి. రవి నాయుడు, శాప్ చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, యూనివర్సిటీ ఉన్నతాధికారులు మరియు ఇతర డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

## 40 మంది గిరిజనులకు 'ఆధార్' లేక ప్రభుత్వపథకాలకు దూరం.




**రుద్రవరం ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి న్యూస్**
రుద్రవరం మండలం చిన్నయ్య స్వామి చెంచుగూడెం గ్రామంలో 60 కుటుంబాలు ఉన్న గిరిజన వాడలో40 మంది చెంచులకు ఆధార్ కార్డు లేక ప్రభుత్వం పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని రుద్రవరం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా చిన్నయ్య స్వామి చెంచుగూడెంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ మాటా ్లడుతూ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని చిన్నయ్య స్వామి చెంచుగూడెంలో గ్రామ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా కృషి విజ్ఞాన కేంద్రం యాగంటి పల్లె వారి సహాయ సహకారాలతో పౌల్ట్రీ డెవలప్మెంట్ ద్వారా ఉచితంగా కోళ్లను పంపిణీ చేయాలని చెంచుగూడెం ను సందర్శించి అర్హులైన వారిని ఎన్నుకోవాలని సర్వే చేపట్టామన్నారు. ఇందులో భాగంగా దాదాపు 60 కుటుంబాలు ఉన్న గ్రామంలో సుమారు 40 మంది గిరిజనులకుఆధార్ కార్డులు లేవని మా సర్వేలో తేలిందన్నారు. వీరికి ప్రభుత్వ నుండి వచ్చే పథకాలు అందగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. మేము చేపట్టిన పౌల్ట్రీ డెవలప్మెంట్ కార్యక్రమానికి ముఖ్యంగా ఆధార్ కార్డు ఉన్నవారే అర్హులు కాబట్టి వారు కచ్చితంగా ఆధార్ కార్డు పొందాలని త్వరలో గిరిజన కుటుంబాలఅభివృద్ధికి మేలు జాతి కోళ్లను పంపిణీ చేయాలనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కనుక ఆధార్ కార్డు లేని ప్రతి ఒక్కరు సంబంధిత అధికారుల దగ్గరికి వెళ్లి వెంటనే ఆధార్ కార్డు పొందాలని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలిపారు.కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ దుర్గాప్రసాద్, ఏ హెచ్ ఏ బాలు నాయక్, అధిక సంఖ్యలో చిన్నయస్వామి చెంచుగూడెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేస్తున్న ఎమ్మెల్యే అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ తాలూకా బాధిత 83 మంది కుటుంబాలకు 41,75, 471/- వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అందజేయడం జరిగింది.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు మరియు సీఎం నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## కడప రిమ్స్‌లో ఏసీబీ దాడులు!

లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఇద్దరు ఉద్యోగులు!



**ఫిబ్రవరి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప రిమ్స్ ఆసుపత్రిలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. సదరం సర్టిఫికెట్ మంజూరు కోసం రూ. 30 వేలు లంచం తీసుకుంటూ సదరం వింగ్ సూపరింటెండెంట్ సుబ్బయ్య, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశులు ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు వలపన్నిన అధికారులు. లంచం డబ్బు తీసుకుంటున్న సమయంలో వారిని అదుపులోకి తీసుకున్నారు.

## దువ్వూరు లో తనిఖీలు నిర్వహించిన - రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి



**దువ్వూరు, ఫిబ్రవరి 04 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలంలో తనిఖీల్లో భాగంగా బుధవారం రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి కస్తూరిబా బాలికల పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలు, రేషన్ షాప్, మరియు పుల్లారెడ్డి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాటు బిసి హాస్టల్ లో తనిఖీలు నిర్వహించారు.అలాగే విద్యార్థులకు ఆహార మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలు రికార్డులను, పిల్లలు హాజరు పట్టి ను పరిశీలించారు.ఉప్యాధాయులకు,వంట సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పిల్లలకు బాల్యం చాలా ముఖ్యమైనదని, పిల్లలకు చదువు ఎంత ముఖ్యమో ఆహారం కూడా అంతే ముఖ్యమని తెలిపారు,పౌర సరఫరాల శాఖ ద్వారా పొందే బియ్యం నాణ్యతను పరిశీలించి,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రేషన్, స్కూల్స్, అంగన్వాడీ,నాణ్యమైన బియ్యంను అందజేస్తున్నాయని, ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం ఇంట్లో కానీ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం,వండేటప్పుడు గంజి వంచవద్దని సరికి సరి పద్ధతిలో అన్నం వండుకోవాలని, ఇలా చేయడం వల్ల ఆహారంలోని పౌష్టికత పుష్కలంగా ఉంటుందని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించి మంచి నిర్ణయాలతో పాలు, గుడ్లు, వంటి అధిక విటమిన్, ప్రోటీన్ లు కలిగిన ఆహారాన్ని పిల్లలకు అందిస్తున్నాయని,పిల్లలు ఆరోగ్యంగా ఉంటే చదువులో ముందడుగు వేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఐసిడియస్ పిడి రమాదేవి,తహసీల్దార్ సంజీవ రెడ్డి,శంకరన్ గారు, సివిల్ సప్లై ఎయస్ఓ తారక్ నాథ్,ఫుడ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ మహేంద్ర నాథ్ రెడ్డి,ఆర్ఐ జాన్సన్, చాపాడు ప్రాజెక్టు ఐసిడియస్ సీడీపిఓ ముంతాజ్ బేగం మరియు వివిధ శాఖల అధికారులు,మండల స్థాయి అధికారులు తదితరులు,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడప ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్.పి




**ఫిబ్రవరి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్తేషసంను వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ బుధవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.రికార్డులను పరిశీలించారు. నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగు పరచడానికి, ప్రజలకు మెరుగైన సేవలందిం చడానికి కృషి చేయాలని జిల్లా ఎస్.పి ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి కి సూచించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి కి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో సరైన పార్కింగ్ స్థలను గుర్తించాలని జిల్లా ఎస్.పి ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి కి సూచించారు.

# 50 క్వింటాళ్లు పిడిఎస్ బియ్యం స్వాధీనం

**పోదూరు మండలం కవిటంలో రూ.2 లక్షల బియ్యం పట్టివేత**

**గతంలోనూ ఇదే దుకాణం నుండి పిడిఎస్ బియ్యం స్వాధీనం, కేసులు నమోదు**

**కఠిన చర్యలు, తరచూ తనిఖీల లోపంతో అక్రమ బియ్యం రవాణాతో అవే తప్పులు**

**పోదూరు, (ప్రజాజ్యోతి ) జనవరి –4:** అవే తప్పులు.. అవే అక్రమాలు. చౌక దుకాణాల ద్వారా పేద ప్రజలకు అందించే బియ్యం పక్కదారి పడుతూనే ఉంది. గతంలో నిందితులే మరల మరల పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్నారు. అరకొర ఆకస్మిక తనిఖీల్లో పట్టుబడ్డా కఠిన చర్యలు లేకపోవడంతో పేదల బియ్యం పక్కదారి పడుతూనే ఉంది. సాధారణ కిరణా దుకాణంలో రూ.2 లక్షల విలువ చేసే బియ్యం అధికారులు స్వాధీనం చేసుకున్నారంటే అక్రమ రవాణా అంచనాలకు మించి జరుగుతోందని అర్థమవుతుంది. ఎప్పటికైనా అధికారులు అప్రమత్తం అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు.పోదూరు మండలం కవిటం శివారు నల్ల వెంకయ్య చెరువు ఏరియాలోని గ్రంధి కేశవరావు కిరాణా దుకాణంలో 35 క్వింటాళ్లు, గ్రంధి నరసింహమూర్తి దుకాణంలో 15 క్వింటాళ్లు మొత్తం 50 క్వింటాళ్లు(5 టన్నులు) పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్ ఎస్ పి కె. నాగేశ్వరరావు ఆదేశాల మేరకు జిల్లా విజిలెన్స్ డిఎస్పి ఎస్. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విజిలెన్స్ ఎస్సై కె. సీతారాము బుధవారం సీజ్ చేశారు. రూ. 2 లక్షల విలువ గల బియ్యాన్ని సీజ్ చేశారు. వీరిద్దరిపై 6 ఎ, మరియు 71 ఈసి యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు విజిలెన్స్ ఎస్ఐ కె. సీతారాము తెలిపారు. మండల సివిల్ సప్లై డిటి నాగదేవి, వీఆర్వో కుమార్ పాల్గొన్నారు.

# మా సమస్యలు పరిష్కరించాలి: రవీంద్రబాబు



**పోదూరు (ప్రజాజ్యోతి) జనవరి–4 :** రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణ ఆదేశాలు మేరకు బుధవారం పశ్చిమ గోదా వరి జిల్లా ఆచంట శాసన సభ్యులు పితాని సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలసి మన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పితాని సత్యనారాయణ స్పందించి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీరు అడగకుండానే అన్ని నెరవేర్చుతారు అని సానుకూలంగా స్పందించినారు. ఈ కార్యక్రమం లోరాష్ట్ర సెక్రటరీ రవీంద్ర రాజు జిల్లా అస్సోసియేట్ అధ్యక్షులు ఉమర్ అలీసా జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా పాలకొల్లు తాలూకా అస్సోసియేట్ అధ్యక్షులు నారాయణ రాజు ఆర్గనైసింగ్ సెక్రటరీ నరేంద్ర భీమవరం తాలూకా ఉపాధ్యక్షులు ఆదిత్య తణుకు తాలూకా ఉపాధ్యక్షులు గాంధీ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ప్రేమ్ సాయి పాల్గొన్నారు.

# అటవీ శాఖ అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి




**ఫిబ్రవరి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో, ప్రొద్దుటూరు అటవీ రేంజ్ పరిధిలోని రామేశ్వరం ప్రాంతంలో అటవీ భూములను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించే చర్యల ప్రణాళికపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రొద్దుటూరు మండలం రామేశ్వరం పరిధిలోని పెన్నా నది పరివాహక ప్రాంతంలోని అటవీ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని లోకాయుక్త ద్వారా అందిన నోటీసు ప్రకారం, అటవీ చట్టం–1882 మేరకు అక్రమణలో ఉన్న మొత్తం 1044 ఎకరాల అటవీ భూములను తిరిగి ప్రభుత్వ స్వాధీనం చేసుకునేందుకు చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సన్నాహాలు చేయడం జరుగుతోందన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలపై గర్జన - లేబర్ కోడ్‌ల రద్దుకై పోరాటం!

**రద్దు చేయాలి.. రద్దు చేయాలి.. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి!"**

**నశించాలి.. నశించాలి.. కార్పొరేట్లకు కొమ్ముకాసే కేంద్ర ప్రభుత్వ వైఖరి నశించాలి!"**

**కార్మికులారా ఏకం కండి.. హక్కుల రక్షణకై కదలిరండి!"**



**ఫిబ్రవరి.. 4 (ప్రజాజ్యోతి /పోలవరం ప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయ వంతం చేయాలని సీఐటీయు మండల కార్యదర్శి చిట్టిబొమ్మ కొండలరావు పిలుపుని చ్చారు.బుధవారం ఆయన మాట్లాడుతూ జీలుగుమిల్లి, కామయ్యపాలెం, మరియు రాచన్నగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆశా వర్కర్లను కలిసి సమ్మె పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ..

ప్రధాన డిమాండ్లు.. బ్రిటీష్ కాలం నాటి హక్కులను హరించి, తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి. ఇవి కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసత్వంలోకి నెట్టేలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు.

కార్మికులుగా గుర్తింపు: ఏళ్ల తరబడి సేవలందిస్తున్న ఆశా కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా /కార్మికులుగా గుర్తించాలి.

కనీస వేతనం: ఆశా వర్కర్లకు చట్టబద్ధమైన కనీస వేతనం అమలు చేయడంతో పాటు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు ఇతర సౌకర్యాలు కల్పించాలి."ప్రభుత్వం కార్మికుల రక్తాన్ని పిండుకుంటూ, హక్కులను కాలరాస్తోంది. మన సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలి – సిఐటియు కొండలరావు ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో మండలంలోని ఆశా వర్కర్లందరూ తమ విధులను బహిష్కరించి, భారీ సంఖ్యలో సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాంధీ, ప్రభావతి, దుర్గ, ప్రశాంతి, నాగమణి తదితరులు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్

**టిడిపి బిసి విభాగం యువనేత దక్కా రమేష్**




**వేంపల్లె, ఫిబ్రవరి: 4 (ప్రజా జ్యోతి)** సత్య సాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వచ్చే ఏప్రిల్ మాసం నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ హామీ పథకం అమల్లోకి వచ్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం యువనేత దక్కా రమేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మరమగ్గాలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్లు వరకు ఉచితంగా వినియోగించుకోవచ్చని వెల్లడించారు. ప్రస్తుతం 100 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ అమలవుతున్నట్లు తెలిపారు. ఈ ఉచిత విద్యుత్ వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 1,03,534 చేనేత కుటుంబాలకు లబ్ది చేకూరుతుందన్నారు. చేనేత కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమైనట్లు అన్నారు. అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించే దిశగా అడుగులు వేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో బీసిల సంక్షేమానికి, అభివృద్ధికీ టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ బిటెక్ రవి ఎనలేని కృషి చేస్తున్నారని వివరించారు .

# ఎమ్మిగనూరు అభివృద్ధికి 2024 లో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలు పరచాలి: సిపిఐ




**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి ):** చంద్రబాబు నాయుడు 2024 లో ఎన్నికల సందర్భంగా ఎమ్మిగనూరు అభివృద్ధికి ఇచ్చిన ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. రంగన్న, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ తెలిపారు. ఈ నెల 6న ఎమ్మిగనూరుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వస్తున్న సందర్భంగా 2024 గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని గుర్తు చేస్తూ సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి రంగన్న, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి పంపన గౌడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి రెండు సంవత్సరాల కావస్తున్న నేటికీ అమలు కాని అనేకమైన హామీలు వాగ్దానాలకే పరిమితం అయ్యాయని వారు గుర్తు చేశారు. ముఖ్యంగా పశ్చిమ ప్రాంతం కరువు,వలసలు, రైతుల ఆత్మహత్యలను నివారిస్తాం ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణాన్ని చేపట్టి రైతాంగాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని ఇప్పటివరకు అతిలేదు గతి లేదని వారు గుర్తు చేశారు.గురు రాఘవేంద్ర ఎత్తిపోతుల ప్రాజెక్టు నిర్వహణకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయిస్తామని చెప్పారని, ఎమ్మిగనూరు ప్రాంతంలో చేనేత సామాజిక వర్గ కుటుంబాలను ఆదుకోవడానికి టెక్స్ టైల్ పార్క్ త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని,కానీ నేటికీ పూర్తి కాకపోవడంతో నిత్యం చేనేత కుటుంబాల బతుకులు భారమై బలవంత మరణాలకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. 2014లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన పేద ప్రజలకు నిర్మించిన టిడ్కో గృహాలకు మౌలిక సదుపాయాలు కల్పించి అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడంలో విఫలం చెందారని గుర్తు చేశారు.పట్టణ జనాభా పెరుగుతున్న దృష్ట్యా అదనపు వాటర్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను ఏర్పాటు చేయాలని గుర్తు చేశారు. పట్టణ శివారు ప్రాంతాలలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు త్రాగునీరు, పైప్ లైన్ లు ,సిసి రోడ్లు, డ్రైనేజీలు,వీధిలైట్లు వంటి సదుపాయాలకు నోచుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సదుపాయాలు కల్పించాలని కోరారు. అధికారంలోకొస్తే పట్టణంలో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు అర్హులైన ప్రజలకు ఇంటి స్థలాలు ఇస్తామని వాగ్దానం చేయడం జరిగిందని,ఇప్పటివరకు నియోజవర్గంలో ఎంతమందికి ఇల్లు స్థలాలు ఇచ్చారని, వారు గుర్తు చేశారు.ఎమ్మిగనూరు నుండి గూడూరు మీదుగా కర్నూలుకు నూతన రోడ్డు ఏర్పాటు చేయాలని వారు తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణంలో కబ్జాలు అధికమైనయని ఈ కబ్జాల నుండి పేదల ప్రజల స్థలాలను కాపాడే విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ జిల్లాలో పెండింగ్లో ఉన్న వేదావతి,గుండ్రేవుల, చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి.ఆదోని సమీపంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిని ప్రైవేటీకరణ విధానాన్ని విరమించుకోవాలని వారు కోరారు.ఇవే కాకుండా ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్న ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు, తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని వారు కోరారు. ఎమ్మిగనూరు నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ప్రకటిస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారని, అంతేకాకుండా ఇలా వచ్చి అలా వెళ్లిపోతే 2029లో కూటమి ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజలు గుణపాఠం చెప్తారని వారు తెలిపారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దిలేటి నాయుడు, సోమేశ్వర్ రెడ్డి, ఎమ్మిగనూరు గోనిగండ్ల మండల కార్యదర్శిలు రాజీవ్, శ్రీరాములు, విజయేంద్ర విరుపాక్షి బీపీ వెంకటేష్, మాలిక్, పాల్గొన్నారు.

# ప్రజాదర్బారులో ఎమ్మెల్యే వసంత...!!



**జి.కొండూరు:( ఫిబ్రవరి 04,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వం రావు):** మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెంలోని మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బారులో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ..'ప్రజాదర్బారు'తో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే వసంత పేర్కొన్నారు.అలాగే నిర్విరామంగా వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను ఓపికగా విని వారి సమస్యల పరిష్కారం కోసం ఆదేశించారు. ప్రజాదర్బారు వేదికలో అన్నిశాఖల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఇక్కడకు వచ్చే సమస్యలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరిస్తామన్నారు.అలాగే అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. ప్రతి సమస్యకు మొక్కుబడిగా కాకుండా నాణ్యతతో కూడిన పరిష్కారం లభించాలని అన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం ఎక్కడికక్కడ బాధ్యతతో పని చేయాలన్నారు. సమస్యల మూలాలను గుర్తించి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం నిలబెడుతుందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు, రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని మోడీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రజాదర్బారులో పోలీసు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్తు, రహదారుల అభివృద్ధి, వివిధ శాఖలకు సంభందించిన సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు.సమస్య తీవ్రతను బట్టి వెంటనే పరిష్కరించే అవకాశం ఉన్నవాటిని తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అధికారులను ఆదేశించారు.నిధుల మంజూరుతో ముడిపడిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. మరికొన్ని సమస్యలపై సమగ్రంగా విచారించి తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడలో విజయం సాధించిన జట్లకుబహుమతులు ప్రదానం చేసిన సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు



**రాయచోటి ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి :** క్రికెట్ క్రీడలో విజయం సాధించిన జట్లకు ఈరోజు బహుమతులు ప్రదానం చేసిన సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన అన్నారు. విజయం సాధించిన ప్రతి ఆటగాడు సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు.క్రికెట్ వంటి క్రీడల ద్వారా యువత శారీరకంగా, మానసికంగా బలంగా తయారవుతారని, భవిష్యత్తులో దేశ అభివృద్ధికి దోహదపడతారని తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన హితవు పలికారు.ఈ సందర్భంగా విజేత జట్లను అభినందించి , ఓటమి చెందిన జట్లు నిరుత్సాహపడకుండా మరింత కృషి చేసి ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా యువకులందరూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం పోరాటాలకు సిద్ధం కావాలని కడప బెంగళూరు రైల్వే లైన్ పాత అలైన్మెంట్ పద్ధతిలోనే కొనసాగించేంతవరకు యువకులు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గెలుపు పొందిన నాగిరెడ్డి లెవెన్ టీం సభ్యులు నాగిరెడ్డి, నరేష్, ప్రదీప్, తేజ, కాశి, తో పాటు యువకులు పాల్గొన్నారు.

# కదిరిలో ప్రమాదకర కేబుల్ తొలగింపు

**ఆర్ఎస్ రోడ్డులో మున్సిపల్ చర్య**

**ప్రజల వాపోతో స్పందించిన అధికారులు**




**కదిరి, ఫిబ్రవరి 4 -- (ప్రజా జ్యోతి) సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కదిరి పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డులో విద్యుత్ స్తంభాలకు విచ్చలవిడిగా తగిలించిన ప్రైవేటు సంస్థల కేబులు ప్రజలకు ప్రమాదకరంగా మారాయి. పలుమార్లు సంబంధిత సంస్థలకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వే స్టేషన్ రోడ్డులో రద్దీ ఎక్కువగా ఉండటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు 8వ వార్డు ఇంచార్జ్ ఎం.ఎన్. విశ్వనాథ్ ముందడుగు వేసి మున్సిపల్ సిబ్బందితో కలిసి రోడ్డుకు అడ్డంగా ఉన్న కేబుల్ వైర్లను తొలగించారు. నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ప్రైవేటు ఇంటర్నెట్, కేబుల్ టీవీ సంస్థలు విద్యుత్ స్తంభాలకు కేబులు లాగడం వల్ల విద్యుత్ సిబ్బంది మరమ్మత్తులు చేయలేకపోతున్నారని ప్రజలు వాపోతు న్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపించారు. టిడిపి ఇంచార్జ్ విశ్వనాథ్ డేవిడ్ విక్టర్తో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కొత్తచెరువులో షర్మిలమ్మ బహిరంగ సభకు విశేష ఆదరణ



**కొత్తచెరువు, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 4:** సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పుట్టపర్తి నియోజకవర్గంలో ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా వైఎస్ షర్మిల రెడ్డి కొత్తచెరువులో నిర్వహించిన బహిరంగ సభకు ప్రజలు విశేషంగా హాజరయ్యారు. సభా ప్రాంగణం నిండా జనసందోహం కిక్కిరిసింది.ఈ సందర్భంగా షర్మిల రెడ్డి మాట్లాడుతూ, "ఉపాధి హామీ కూలీలకు న్యాయం చేసినది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. బిజెపి కూలీల ఆర్థిక స్థితిగతులను దెబ్బతీయాలని చూస్తోంది. మహాత్మా గాంధీ పేరుతో ఈ పథకం కొనసాగించేందుకు కాంగ్రెస్ ఎల్లప్పుడూ పోరాడుతుంది" అని స్పష్టం చేశారు. డిసిసి అధ్యక్షుడు కేఎస్ శానవాజ్, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, "బిజెపి చేస్తున్న అన్యాయాలను ప్రశ్నించే ధైర్యం కాంగ్రెస్‌కే ఉంది. షర్మిలమ్మ ప్రజల కోసం పోరాడుతున్నారు" అని పేర్కొన్నారు. ఈ సభలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్వలి, పెనుగొండ నియోజకవర్గ నాయకుడు నరసింహులు, పుట్టపర్తి నాయకులు నజీర్, గౌస్, శామీర్, ఓబులేసు, సన, అలా ప్రకాష్, కొండకమర్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం..

**క్యాన్సర్ బాధితులకు అండగా నిలుద్దాం..**

**అవగాహన కల్పించి అప్రమత్తం చేద్దాం..**



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ ఫిబ్రవరి:4( ప్రజా జ్యోతి ):** మనోధైర్యాన్నిచ్చి కాపాడుకుందాం..రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి. మదర్ థెరిసా మహిళ సంఘ వారు నిర్వహించిన సమావేశానికి ఆ సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి అధ్యక్షత వహించారు.ఈ మధ్యలో అధికంగా మహిళల్లో క్యాన్సర్ కనబడటం ఆందోళన కలిగించే అంశం అని దీనిపై మరింతగా అవగాహన కార్య క్రమాలు నిర్వహించుకోవడం జరగాలి అని అన్నారు, ఐసీఫ్ సంస్థ కూడా దీనిపై పనిచేస్తామని విజయ్ కిశోర్, వన్నూరు స్వామిలు అన్నారు, ఇంకా కార్యక్రమం లో జిల్లా వినియోగదారుల సంఘ గౌరవఅధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, జర్నలిస్ట్ లింగ ప్రసాద్, ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కిరణ్ చౌదరి, రోజ్లీ, ఓబుళరాజు, సురేఖ, రజియా, కళావతి, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

వైఎస్ఆర్సిపి నుంచి టిడిపిలో చేరిన 100 ముస్లిం కుటుంబాలు

పార్టీలో చేరిన వారందరికీ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించిన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి :** ముస్లింల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి గారు పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలో పలువురు ముస్లిం నాయకులు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు, టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముస్లింలకు ఎటువంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందని ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి వైఎస్ఆర్ నుంచి టిడిపిలోకి భారీ ఎత్తున వలసలు వస్తున్నారన్నారు.నేడు రాయచోటి పట్టణంలోని ఫైరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో 100 మైనార్టీ కుటుంబాలు టీడిపీ లో చేరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ డైరెక్టర్ మస్తాన్ బి, టిడిపి సీనియర్ నాయకులు గాజుల ఖాదరబాషా,షగీర్,ఆసిఫ్ ఉల్లా ఖాన్,కొలిమి హారుణ్ భాష,అజాం తుల్లా ఖాన్ , అత్తావుల్లా పలువురు మైనార్టీ టిడిపి నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు,ముస్లిం మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి సిమెంటు రోడ్లు వేసి అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుంది





తిరుమలరాయుని గుట్ట నందు రూ.75 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి కుటుంబ సభ్యులతో కలిసి భూమి పూజ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**సంబేపల్లి ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి :** సంబేపల్లి మండలంలోని ప్రతి గ్రామానికి సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలవలు వంటి అన్ని మౌలిక వసతులు కల్పించి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మరియు వారి సతీమణి హరితమ్మ గారు,టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారితో కలిసి సంబేపల్లి మండలం,నారాయణరెడ్డిపల్లె, తిరుమలరాయునిగుట్ట నందు దాదాపు రూ.75 లక్షల రూపాయలతో మంజూరైన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం గతంలో అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, మంచినీటి సదుపాయం కల్పించి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో ప్రతి మారుమూల గ్రామానికి అన్ని మౌలిక వసతులు కల్పించి రాయచోటి నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారు రాయచోటి నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ సమన్వయంతో మన ప్రాంత అభివృద్ధికి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు, టిడిపి నాయకులు,కార్యకర్తలు, తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, హౌసింగ్ అధికారులు, పంచాయతీరాజ్, రెవిన్యూ శాఖ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ల రద్దుకు దేశ వ్యాప్త ఉద్యమం జయప్రదం చేయండి

## గ్రామపంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిలుపు



**పీలేరు ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వం కార్మికులకు రక్షణగా ఉన్న చట్టాలన్న రద్దుచేసి లేబర్ కోట్లు ప్రవేశపెట్టి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నాన్ని ఈనెల 12వ తేదీ సమ్మెతో తిప్పి కొట్టాలని ఏపీ గ్రామపంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి వెంకట్రామయ్య పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట పంచాయతీ వర్కర్లత కలిసి లేబర్ కోడ్ రద్దు కొరకు దేశవ్యాప్తశర్మకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేసి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కార్మికులు రక్త ప్రాణ పోరాటాల ఫలితంగా కార్మిక సంక్షేమం కొరకు అనేక చట్టాలు సాధించుకుంటే బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మిక సంక్షేమానికి బడ్జెట్ రిలీజ్ చేయక పోవడం కేటాయించకపోవడం ఉన్న చట్టాలను అక్రమంగా నిర్వీర్యం చేయడం యాజమా న్యానికి అనుకూలంగా చట్టాలు చేయడం కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే లేబర్ కార్డు తీసుకురావడం అనేది ఖండిస్తామన్నారు సంపద సృష్టికర్తలైనటు వంటి కష్టజీవులు శ్రామికులు సమాన పనికి సమాన వేదన ఇవ్వాలని ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం శిరిపించినప్పటికీ కూడా న్యాయస్థానాన్ని ధిక్కరించి లేబర కొండ తీసుకు రావడం అనేతికి చర్యగా అభిప్రాయపడ్డారు లేబర్ కోట్ల అమ లు అయితే సంఘం పెట్టుకునే హక్కు గాని యూనియన్ రిజిస్ట్రేషన్ చేసుకున్న విధానం గాని ఎందుకు గంటల నుంచి వేతనాలు ఇవ్వకపోవడం గాని అధికారులతో చర్చలు జరప డం కానీ ఇవేమీ జరగకుండా కార్మికుల సాహ క్కులు చట్టా లను కోల్పోయిన ప్రమాదం ఉంది కావున కార్మికు లు మొత్తం పెద్ద ఎత్తున పంచాయతీ కార్మికుల స్వచ్ఛభారతి కార్మికులు ఫిబ్రవరి 12 భాగస్వామి జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు ఈ కార్యక్రమంలో పీలేరు యూనియన్ అధ్యక్షులు ,బివి రమణ ,ప్రధాన కార్యదర్శి ఆరు ఓబులయ్య జిల్లా కమిటీ సభ్యులు పులి రెడ్డప్ప రమేష్ సరోజ సంధ్య అశో క్ సుబ్బలక్ష్మి సుహేల్ పద్మావతి కార్మికులందరూ పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఐబీఎం స్కిల్ బిల్డ్ అడల్ట్ లర్నింగ్ ప్రోగ్రాం పై అవగాహన కార్యక్రమం నిర్వహణ








**రాయచోటి ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగపు ఆధ్వర్యంలో బుధవారం నాడు విద్యార్థులు మరియు యువతలో ఆధునిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఐబీఎం స్కిల్ బిల్డ్ అడల్ట్ లర్నింగ్ ప్రోగ్రాం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా హాజరైన ఎం సాయి ప్రసాద్, సీనియర్ ఎంగేజ్మెంట్ అసోసియేట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డిజిటల్ యుగానికి అనుగుణంగా అవసరమైన టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ మరియు ఉద్యోగ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం డిగ్రీలు సరిపోవని, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్యల పరిష్కార సామర్థ్యాలు వంటి అంశాల్లో దిట్టలు కావాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి బాలాజీ మాట్లాడుతూ ఐబీఎం స్కిల్ బిల్డ్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఉచిత ఆన్‌లైన్ కోర్సులు, డిజిటల్ సర్టిఫికేషన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి విభాగాల్లో శిక్షణ పొందవచ్చని వివరించారు. ప్రోగ్రాం సందర్భంగా విద్యార్థులకు ప్లాట్‌ఫామ్‌లో ఎలా రిజిస్ట్రేషన్ చేయాలి, కోర్సులు ఎలా ఎంచుకోవాలి, సర్టిఫికేట్లు ఎలా పొందాలి అనే అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శన (డెమో) నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి వెంకట రమణ మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల యువత తమ నైపుణ్యాలను మెరుగుపరచుకుని మెరుగైన ఉద్యోగ అవకాశాలను పొందగలరని తెలియజేశారు.కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఇటువంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తామని తెలిపారు. అధ్యాపకులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమానికి విశేషంగా స్పందించి, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.చివరగా నిర్వాహకులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసి, ఐబీఎం స్కిల్ బిల్డ్ కార్యక్రమాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ కే. ఇంతియాజ్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి పి సుభహాన్, సైన్స్ అండ్ హ్యూమానిటీ డాక్టర్ ఎన్ నాగేంద్ర, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ కరుణాకర్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# రేవంత్ బినామీలపై విచారణ చేయాలి

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డికి చెందిన బినామీ కంపెనీ బాగోతం, ఆయన చేసిన ఫ్రాడ్ ప్రజలకు తెలియకుండా దాచిపెట్టడానికి బీఆర్ఎస్ నేతలకు వరుస నోటీసులు ఇచ్చారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సీబీఐ దర్యాప్తునకు ఎన్సీఎల్టీ ఆదేశించిన కేఎల్ఎస్ఆర్ కంపెనీకి తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టులు ఎందుకు ఇచ్చిందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అక్రమ సంపాదన కోసమా, లేక బినామీ కంపెనీకి ప్రాజెక్టుల కోసమా, కమీషన్ల కోసమా అని కేటీఆర్ నిలదీశారు. దీనిమీద సీబీఐ, ఈడీ రంగంలోకి దిగి విచారణ చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. న్యాయమూర్తిని సైతం ప్రలోభపెట్టాలని చూశారని పేర్కొన్నారు. బినామీ కంపెనీ కాకపోతే నిషేధం ఉన్న కంపెనీకి రేవంత్ రెడ్డి ప్రాజెక్టులు ఎలా కట్టబెట్టారని, ఆయన పాత్ర ఏంటో తేలాలన్నారు.తెలంగాణ భవన్‌లో బుధవారం నాడు కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి బినామీ కంపెనీ అంటూ సంచలన ఆరోపణలు చేశారు. 'మూసీ అభివద్ధి పేరుతో 1.5 లక్షల కోట్ల దోపిడీని అడ్డుకున్నది బీఆర్ఎస్, లగచర్లలో తన సొంత అల్లుడి కంపెనీ కోసం ఫార్మా సిటీ పేరుతో గిరిజనుల మీద దాడి చేస్తే స్కాంను బయటపెట్టింది తామేనన్నారు. హెచ్ఐఎల్‌టీ పేరుతో రూ.5 లక్షల కోట్ల భూ భాగోతాన్ని బయటపెట్టాం, సీఎం రేవంత్ రెడ్డి బావమరిది అమృత్ లో చేసిన స్కాంను బయటపెట్టాం. ఇటీవల సింగరేణి బొగ్గుగణుల్లో కాంగ్రెస్ మోసాలను బయటపెట్టింది బీఆర్ఎస్ పార్టీ అని కేటీఆర్ అన్నారు. ఇలాంటి స్కాంలు, కుంభకోణాలు బయటపెడుతున్నందున జనవరి 22, 23 తరువాత మొదట హరీష్ రావు, తరువాత నాకు, సంతోష్ కుమార్, పార్టీ అధినేత కేసీఆర్ కు వరుస నోటీసులు ఇచ్చి సిట్ విచారణకు పిలవడంతో మాకు అనుమానం వచ్చింది. అన్ని విషయాలు గమనిస్తే సీఎం రేవంత్ రెడ్డి బినామా బాగోతం బయటపడింది. జనవరి 23న సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. ఐబాఖీ ఇన్‌ఫ్రా అనేది రేవంత్ రెడ్డి బినామీ



కంపెనీ. మాతో ఆధారాలున్నాయి. దివాళా తీసిన కంపెనీ ఐపీ ప్రొఫెషనల్స్ లేకుండా రూ.6 వేల కోట్ల పనులకు కాంట్రాక్టులు ఎలా వచ్చాయని చూస్తే తెలంగాణలో వచ్చాయి. ఆయన చీఫ్ మినిస్టర్ కాదు, బినామీ చీఫ్ మినిస్టర్ అని అందరికీ తెలుసు. ఈరోజు ఆయన బినామీ మాస్టర్ అని తేలిపోయింది. బ్లాక్ మెయిల్ చేసి గతంలో సంపాదించిన డబ్బును ఆయన బినామీ కంపెనీలకు తరలిస్తున్నాడు. వేల కోట్ల ప్రాజెక్టులను కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ సహా పలు ప్రాజెక్టులు కట్టబెట్టారు. 2018 సెప్టెంబర్ 27న రేవంత్ రెడ్డి, ఆయన బంధువుల మీద ఐటీ రైడ్స్ జరిగాయి. ఆయన బావమరిది కంపెనీ సాయి మౌర్య ఎస్టేట్స్ వాళ్లు ట్యాక్స్ సరిగ్గా కట్టలేదని ఐటీ తెలిపింది. కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రా కంపెనీ రేవంత్ దని ఇది ఒక ప్రూఫ్. రేవంత్ రెడ్డి తిరుగుతున్న ల్యాండ్ క్రూజర్ కార్ నెంబర్ టీఎస్ నీ7 ఎఫ్ఎఫ్ 0009 ఇది కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రా టెక్ కంపెనీ పేరిట రిజిస్టర్ అయింది. రేవంత్ కు కారు ఎందుకు కొనిచ్చారంటే వాళ్లు రియల్ ఎస్టేట్, ఇతర లావాదేవీలు చేస్తున్నారు.

**జడ్జిని ప్రలోభపెట్టాలని చూసిన కంపెనీ..**

2023 జులైలో కేఎల్ఎస్ఆర్, మరో కంపెని (ఏఎస్ ఎన్విటి)కి గొడవ జరగడంతో ఎన్సీఎటీని ఆశ్రయించారు. రేవంత్ రెడ్డికి ఉన్న బుద్ధులే ఈ కంపెనీకి ఉన్నాయి. ఔఅఒయ జడ్జి శరత్ కుమార్ తనకు ఫోన్లో మెస్సేజ్ వచ్చిందని, కేఎల్ఎస్ఆర్ కంపెనీకి మద్దతుగా తీర్పు ఇవ్వాలని మెస్సేజ్ రావడంతో ఒత్తిడి తట్టుకోలేక తప్పుకున్నారు. ఆ బినామీ కంపెనీకి రేవంత్ రెడ్డి అండ ఉంది. బనామీ కంపెనీ కేఎల్ఎస్ఆర్ కంపెనీ నుంచి సాయి మౌర్య డెవలపర్స్ లోకి డబ్బులు పెట్టి, భూములు కొని లాభాలు తెచ్చే పనిని భూపాల్ ఇన్ ఫ్రా చూసుకుంటుంది. 2018లోనే రేవంత్ రెడ్డికి బినామీ కంపెనీఅని ఐటీ కంపెనీ రైడ్స్ ద్వారా బయటకొచ్చింది. రేవంత్ సీఎం కాగానే కేఎల్ఎస్ఆర్ కంపెనీకి పెద్ద ఎత్తున ప్రాజెక్టులు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, జల్ జీవన్ అమృత్ స్కీం కింద 6 వేల కోట్లకు పైగా ప్రాజెక్టులు వచ్చాయి. మెదక్ లో ఆర్ అండ్ బీకి 111 కోట్లు, షాద్ నగర్, పరిగి రోడ్డు 135 కోట్లు, సూర్యపేట మోతే లిఫ్ట్ ఇరిగేషన్ కు రూ.1910 కోట్లు, రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ కోదాడకు 300 కోట్లు, కొడంగల్ లో వెటర్నరీ కాలేజీకి రూ.145 కోట్లు, మిషన్ భగీరథలో 160 కోట్లు ఇలా దాదాపు 6 వేల కోట్లు కేఎల్ఎస్ఆర్ కంపెనీకి ప్రాజెక్టులు వచ్చాయి. అయితే 2023లో కంపెనీ దివాళా తీసింది. దానిపై పిటిషన్ సైతం ఎన్సీఎల్టీలో నడుస్తోంది. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక అప్పులు తీసుకున్న కేఎల్ఎస్ఆర్ కంపెనీకి రూ.6వేల కోట్లు వచ్చాయంటే ఏ విధంగా నిధులు వచ్చాయో తెలుస్తుంది. ఆర్థిక లావాదేవిలు ఆపివేయాలని జనవరి 23న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. ఈ కంపెనీకి ఎందుకు ప్రాజెక్టులు ఇచ్చారని కోర్టు ప్రశ్నించినా కార్యకలాపాలు సాగిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలకు వరుసగా నోటీసులు ఇచ్చి విచారణ జరపడం వెనుక రేవంత్ రెడ్డి బినామా బాగోతం సుప్రీంకోర్టులో బయటపడటమే కారణమని' కేటీఆర్ అన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,